అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 13 డిసెంబర్ 2023 పేజీలు : 04

వైఎస్ షర్మిలకు ఏపి కాంగ్రెస్ బాధ్యతలు ?

- మళ్ళీ కీలకం కానున్న మాజీ మంత్రి రఘువీరారెడ్డి

అనంతపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

సిడబ్ల్యూసి మెంబర్, మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో కీలకం కానున్నారు. ప్రధానంగా రాయలసీమ జిల్లాల్లో పట్టు బిగించనున్నారు. తాజా రాజకీయాల నేపథ్యంలో ఏపి కాంగ్రెస్ బాధ్యతలను దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిలకు అప్పగించే అవకాశాలున్నాయని విశ్వసనీయ వర్గాల భోగట్టా. వైఎస్ షర్మిల ఏపి కాంగ్రెస్ బాధ్యతలు చేపడితే ఇటు వైసీపీకి పక్కలో బల్లెంలా తయారయ్యే అవకాశముంది. రాష్ట్రంలో అధికార వైసీపీ, ప్రతిపక్ష టిడిపి, జనసేన కూటమి నువ్వా నేనా అన్న రీతిలో రాబోయే ఎన్నికల్లో తలపడేందుకు సిద్ధమౌతూ ఎత్తులకు పై ఎత్తులు వేస్తున్న నేపథ్యంలో ఏపి కాంగ్రెస్‌కు వైఎస్ షర్మిల బాధ్యతలు చేపడితే రాజకీయాలు మరింత ఆసక్తిగా మారే అవకాశముంది. వైసీపీ, టిడిపిలలో టికెట్లు దక్కని వారు కాంగ్రెస్ వైపు చూసే అవకాశముంది. ఇటీవల జరిగిన తెలంగాణా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. తెలంగాణా ఎన్నికల్లో వైఎస్ షర్మిల నేతృత్వంలోని పార్టీ కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించింది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ముఖ్యులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతో వైఎస్ షర్మిల చర్చలు జరిపింది. ఆ చర్చల విషయాలు బహిర్గతం కాలేదు. త్వరలో కర్ణాటక నుంచి వైఎస్ షర్మిలకు రాజ్యసభ సీటిచ్చేందుకు కూడా సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ విశాఖ పర్యటనకు ప్రియాంకా గాంధీ అమరావతి పర్యటనకు వచ్చే అవకాశముందని ఆ సమయంలో రాష్ట్ర కాంగ్రెస్ వర్గాలు వైఎస్ షర్మిలకు ఇచ్చే విషయాన్ని పరిశీలించే అవకాశముందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెస్ రాష్ట్ర నేతలు కెవిపి రామచంద్రరావు, రఘువీరారెడ్డి తదితరులు ఈ విషయంలో కీలకంగా చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. అనంతపురం జిల్లా నుంచి ఎన్.రఘువీరారెడ్డి కాంగ్రెస్ బలోపేతానికి చర్యలు తీసుకుంటుండడంతో అనంతపురం రాజకీయాలు కూడా వేడెక్కే అవకాశం కనిపిస్తోంది.

ఎన్నికలు వస్తున్నాయని అసత్య ప్రచారాలకు శ్రీకారం

- ప్రతిపక్షాలను తిప్పికొట్టండి - అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్దాం - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం సిటీ, డిసెంబర్ 12 ప్రభాతవార్త

గత నాలుగున్నరేళ్లుగా జనంలో లేని ప్రతిపక్ష పార్టీ నేతలు నేడు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ప్రభుత్వంపై ఓట్ల కోసం అసత్య ప్రచారాలకు తెర లేపుతున్నారని, వాటిని సమర్ధవంతంగా తిప్పి కొట్టాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపైనే ఉందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పిలుపునిచ్చారు. వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలోభాగంగా మంగళవారం నగరంలోని 62 సచివాలయంలో వైసీపీ జెండాను ఆవిష్కరించి సచివాలయ పరిధిలో ప్రజలకు అందిన ఆర్థిక లబ్ధిని వివరించే ఫ్లెక్సీని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యేమాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలు, మతాలు, కులాలకు పార్టీలకు అతీతంగా గడప వద్దకే సంక్షేమ పథకాలు అందాయన్నారు. కరోనా వంటి విపత్తులో కూడా ఏ ఒక్క సంక్షేమ పథకం ఆపకుండా అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి మాత్రమే దక్కుతుందన్నారు. అదే విధంగా గతంలో ఎన్నడూ లేని రీతిలో నాలుగున్నరేళ్ల పాలనలో నగరంలో రూ.800 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అన్ని వర్గాల ప్రజలు వైసీపీ పాలన పట్ల సంతోషంగాఉంటే ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు రోజుకొక దుష్ప్రచారానికి తెర లేపుతున్నారని విమర్శించారు. వైసీపీ పాలనలో జరిగిన సంక్షేమాన్ని నగరంలో జరిగిన అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రతిపక్ష పార్టీల కుట్రలను తిప్పి కొడదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ రామకృష్ణరెడ్డి, క్లస్టర్ కన్వీనర్ మధుసూధనగౌడ్, కార్పోరేటర్లు ఇషాక్, శ్రీనివాసులు, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

పార్టీ నేతలకు కిట్లను అందిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

సమస్యలకు నిలయంగా రాప్తాడును మార్చేశారు

- అభివృద్ధి చేయరు.. సమస్యలు పట్టించుకోరు - వైసీపీ పాలనలో తిరోగమనంలో అభివృద్ధి

- హిందూపురం పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధిగా తన్నీరు ధనుంజయనాయుడు నియామకం

- కీ.శే.పరిటాల రవీంద్ర భౌతికంగా దూరమై నేటికీ 7వేల రోజులైనా సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులు

నియామక పత్రం అందజేస్తున్న దృశ్యం ,నివాళులు అర్పిస్తున్న మాజీ మంత్రి పరిటాల సునీత , తన్నీరు ధనుంజయనాయుడు

రాప్తాడు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఒకప్పుడు అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న రాప్తాడు ఇప్పుడు సమస్యలకు నిలయంగా మార్చేశారని, మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మండల కేంద్రంలో రెండవ రోజు బాబు షూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ టిడిపి మేనిఫెస్టోకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే ఏ ఇంటికి ఎన్ని పథకాలు వచ్చే అవకాశం ఉంది.. అలాగే వాటటి వలన కలిగే లబ్ది ఎంత అన్నది వివరించారు. స్థానికులు పలు సమస్యలను సునీత దృష్టికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గతంలో వందల కోట్లతో నియోజక వర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని గుర్తు చేశారు. ప్రజలు ఎప్పుడు ఏ సమస్య ఉందన్నా.. వెంటనే స్పందించి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేశామన్నారు. కానీ ప్రస్తుత ఎమ్మెల్యేకి కానీ, మండల నాయకులకుకానీ ప్రజా సమస్యల గురించి ఆలోచించే తీరిక లేకుండా పోయిందన్నారు. అదే విధంగా కీ.శే. పరిటాల రవీంద్ర భౌతికంగా ధూరమై నేటికీ 6వేల రోజులైన సందర్భంగా పరిటాల రవీంద్ర, ఎన్టీఆర్ చిత్రపటాలకు నివాలులు అర్పించారు. ఇదే కార్యక్రమంలో పరిటాల సునీత హిందూపురం పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధిగా రాప్తాడు మండల ప్రసన్నాయనపల్లికి చెందిన తన్నీరు ధనుంజయనాయుడుని నియమించడం జరిగింది. ఈసందర్భంగా ధనుంజయ నాయుడు పార్టీ తనను గుర్తించి ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటానని, తెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం, రాప్తాడులో పరిటాల సునీత విజయం కోసం కష్టపడి పని చేస్తానని, రాప్తాడు మండల తేదేపా నాయకులతో కలిసి పరిటాల సునీతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం - ఎమ్మెల్యే

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కేతి రెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన పట్టణంలోని 34వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వార్డులో తిరుగుతూ సంక్షేమ పథకాలు అర్హులకు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. వృద్ధులను ఆప్యాయంగా పలుకరిస్తూ ఫించన్ అందుతోందా అంటూ అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. వార్డులో సమస్యలు ఏవైనా వున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. అర్హత వుండి పథకాలు పొందని వారు వుంటే ఆయా సచివాలయాల్లో దరఖాస్తులు అందచేస్తే వారికి పథకాలు వర్తించేలా చూస్తామన్నారు. అర్హులందరు తప్పని సరి గా ఫథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. ఎమ్మెల్యే వెంట వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.

వార్డులో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

అన్నివర్గాల సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం

కదిరి టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

అన్ని వర్గాల సంక్షేమమే రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి పేర్కొన్నారు.మంగళవారం మున్సిపల్ పరిధిలోని కంచుకోట వార్డు సచివాలయం పరిధిలో ఆంధ్ర ప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలన్న కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి ఈ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టారన్నారు. రాష్ట్రప్రభుత్వం ప్రవేవ పెడుతున్న సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు పారదర్శకంగా వేగంగా అందుతున్నాయన్నారు. మరింత వేగంగా రాష్ట్రం అభివృద్ధి పతంలో కొనసాగాలంటే అది కేవలం జగన్ మోహన్‌రెడ్డితోనే సాధ్యమన్నారు. సంక్షేమ పట్టీని చూస్తే సచివాలయ పరిధిలో వారి కుటుంబాలలో దాదాపు 99 శాతంపైగా ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన కుటుంబాలు ఉండటం విశేషమన్నారు. రాష్ట్రంలో గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో రూ.2.30 లక్షల కోట్లకుపైగా ఎటువంటి వివక్షత చూపకుండా అర్హతే ప్రమాణికంగా ప్రభుత్వం లబ్దిదారులకు డిబిటి ద్వారా వారి ఖాతాల్లో జమాచేసిందన్నారు. ఒకవైపు సంక్షేమం, మరోవైపు అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి అభివృద్ధి పథంలో ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ దూసుకుపోతున్నారన్నారు. 2024 ఎన్నికల్లో జగనన్నను ముఖ్య మంత్రి చేసుకోవడానికి ప్రతి కార్యకర్త ఇప్పటి నుంచి సైనికుడిలాగ పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ అధ్యక్షులు జీలాన్, మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నజిమున్నీసా సాధిక్, వైసీపీ నాయకులు బండారు మురళీ, శాను, రహీం, కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైఎస్ఆర్ కిట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

అనంతపురంలో కేంద్ర కరువు బృందం పర్యటన

➩ మూడు బృందాలుగా విడిపోయి క్షేత్రస్థాయి పర్యటన ➩ పంకజ్ యాదవ్ నేతృత్వంలో పర్యటనలు

కరువు బృందం పర్యటన దృశ్యాలు

అనంతపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

కేంద్ర కరువు బృందం మంగళవారం ఉమ్మడి అనంతపురంజిల్లాలో పర్యటించింది. పంకజ్ యాదవ్ నేతృత్వంలో కేంద్ర కరువు బృందం మంగళవారం ఉదయం అనంతపురంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమావేశమైంది. పలు రైతు సంఘాలు, రాజకీయ పార్టీల నేతలతో సూచనలు సలహాలు స్వీకరించింది. కేంద్ర కరువు బృంద కరువు పరిస్థితులపై జిల్లా కలెక్టర్ గౌతమి ఆధ్వర్యంలో అధికారులు బృందంతో వివరాలు తెలుసుకుంది. మధ్యాహ్నం తర్వాత ఒక బృందం గుత్తి, పామిడి మండలాల్లో పంట పొలాలు చూడడంతోపాటు రైతులతో మాట్లాడింది. మరో కేంద్ర బృందం అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం, రాయదుర్గం నియోజకవర్గంలో పర్యటించింది. రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మఘట్ట 75 వీరాపురం గ్రామాల పొలాల్లో మంగళవారం సాయంత్రం కరువు పరిస్థితులను పరిశీలించేందుకు కేంద్ర బృందం సభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటించారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరి పంకజ్ యాదవ్ నేతృత్వంలోని పది మందితో కూడిన ఈ బృందం జిల్లాలోని పలు ప్రాంతాలలో మూడు బృందాలుగా విడిపోయి నేరుగా రైతులతో మాట్లాడి ఆముదము, కంది, ఉలవ వేరుశనగ పంటల సాగు, దిగుబడి తదితర అంశాలపై ముఖాముఖిగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ పర్యటనలో రెండో బృందం ప్రతినిధులు పి.దేవేంద్రరావు, డా.ప్రదీప్ కుమార్, అంజుబసేరా కళ్యాణదుర్గం అలాగే రాయదుర్గం నియోజకవర్గంలోని గుమ్మఘట్ట మండల 75 వీరాపురం గ్రామ రైతులతో మాట్లాడుతూ.. వ్యవసాయ పంటలపై ఆరా తీశారు. అనంతరం ఆయా ప్రాంతాలలో అధికారుల ద్వారా కరువు పరిస్థితులకు సంబంధించిన సమగ్ర విషయాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో భారీ వర్షాల కారణంగా ఈ ప్రాంతాలలో సంభవించిన నష్టాన్ని అంచనా వేయడానికి కేంద్ర బృందం పర్యటించింది. అలాగే పశు సంరక్షణ, ఉపాధి కూలీల పనులు పంట సాగు పరిస్థితులు తదితర విషయాలకు స్థానిక అధికారులతోపాటు రైతులతో నేరుగా ఈ బృందం సభ్యులు మాట్లాడుతూ.. పంట నష్టానికి జరిగిన కారణాలను సంబంధిత రైతుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇప్పటి వరకు వందల హెక్టార్లలో వర్షాభావ పరిస్థితుల ద్వారా పంట దిగుబడి తగ్గిందని రైతులు, వ్యవసాక శాఖ అధికారులు పరిశీలన బృందానికి తెలిపారు. కళ్యాణదుర్గం మండలంలోని లక్ష్మికాంతమ్మ అనే మహిళా, ఎర్రిస్వామి అనే రైతుల పొలం సర్వే నెంబర్ 476లో మూడు ఎకరాల్లో వేసిన కంది పంట వివరాలను కరువు బృందం సభ్యులు వారి ద్వారా అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గత 3 ఏళ్లగా కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు కరువు బృందం సభ్యుల దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా సరైన వర్షాలు పడకపోవడంతో పంటసాగుకు చాలా నష్టం వచ్చిందని కుటుంబ పోషణ భారమైందని రైతుల కష్టాలను గుర్తించి ప్రభుత్వాల ద్వారా తమను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అక్కడే మరో మూడు ఎకరాల్లో ఉన్న ఉలవపంటను క్షేత్రస్థాయి బృందం పరిశీలించి, అలాగే కరువుపై వివిధ అంశాల గురించి ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను పరిశీలన బృందం తిలకించింది. ఈ సందర్భంగా చాకరి గ్రామాన్ని చెందిన బసవరాజు, మహిళా రైతు వన్నూరమ్మ, మదిగల్లు గ్రామానికి చెందిన రైతు వన్నూరుస్వామి, రైతు యోగేష్‌కుమార్ తదితరులు బృంద సభ్యులతో మాట్లాడుతూ.. వేలాది రూపాయలు పంట పెట్టుబడి పెట్టినప్పటికీ పంట చేతికి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పు చేసి ఇంట్లో ఉన్న నగలు తదితర వాటిని పంట దిగుబడి కోసం అమ్మి పంట రాలేకపోయినందున అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని తెలియజేశారు. అనంతరం బృందం ప్రతినిధి పి.దేవేంద్రరావు మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇటీవల జరిగిన వర్షాల వల్ల కరువు మండలాలుగా ప్రకటించిన నేపథ్యంలో తమ బృందం క్షేత్రస్థాయి పర్యటనకు వచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా ఆయా మండలాల్లో రైతులకు సంబంధించిన నష్టాలను తెలుసుకొని వాస్తవ విషయాలను గుర్తించి రైతులను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వాలకు నివేదికను సమర్పించడం జరుగుతుందని తెలిపారు.

పోరు బాటలో అంగన్వాడీలు

ర్యాలీ చేస్తున్న అంన్వాడీ కార్యకర్తలు , రిలే నిరాహార దీక్షకు మద్దతిచ్చిన తెదేపా ఎంపీటీసీలు , అంగన్వాడీల దీక్ష శిబిరంలో మా ట్లాడుతున్న ఎంపీటీసీ మల్లికార్జున

డి.హిరేహాళ్ డిసెంబరు 12 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా పాదయాత్ర సందర్భంగా ఐసీడీఎస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచి పరిష్కరించాలని అంగన్వాడీలు పోరుబాట పట్టారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలంలోని అంగన్వాడీ, మినీ అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు జిల్లా సీఐటీయూ జిల్లా సభ్యులు ఎన్.లోకేష్, మండల సభ్యులు ఎం.మల్లికార్జున, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ అధ్యక్షులు గోవిందమ్మ, కార్యదర్శి అనూ రాధ, సభ్యులు రూప, బసమ్మ, రూపమ్మ, రజని, లలిత, హారీఫా బేగంల ఆధ్వర్యంలో సమ్మెకు దిగారు. ముందుగా మండల కేంద్రంలోని నీల కంఠేశ్వరస్వామి దేవాలయం నుండి జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించి ప్రధాన రహదారి పక్కన ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన దీక్ష శిబిరంకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ అంగాన్వాడీ వర్కర్ల సమస్యలు పరిష్కరించే దిశగా యూనియన్ నాయకులతో ప్రభుత్వం సానుకూలంగా చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కనీసవేతనాలు పెంచాలని, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీని అమలు పరచాలి, మిని అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ కేంద్రాలుగా మార్చి కార్యకర్తలకు పదోన్నతులు కల్పించి ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమిండ్ చేశారు.

దగాచేసిన వైసీపీ...ఎంపీటీసీ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అంగన్వాడీ కార్యకర్తలను అన్ని విదాలా దగాచేశారని, వారి ఓటు కోసం వంచించారని తీరా గద్దెనెక్కి అంగన్వాడీ కార్యకర్తలకు నయ వంచన చేశారని తెదేపా ఎంపీటీసీలు మొండి మల్లికార్జున, గంగాధర ఆరోపించారు. వారు అంగన్వాడీ యూనియన్ నాయకుల ఆహ్వానం మేరకు వారి దీక్షలో పాల్గొని మద్దతించి అంగన్వాడి కార్యకర్తలు సమస్యల పరిష్కారం కోసం పోరు బాట పట్టడం సమంజసమని ప్రభుత్వ వారికి ఇచ్చిన హామీ మేరకు అమలు పరచాలన్నారు. ఈ సందర్భంగా చెర్లోపల్లి ఎంపీటీసీ తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే మీ సమస్యలు మా నాయకుడు కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారంకు కృషి చేస్తామని బరోసా ఇచ్చారు. అంగన్వాడీ కార్యర్తల సమ్మెకు తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నాగళ్ళి వెంకటేశప్ప సంఘీబావం తెలిపారు.

కందుకూరులో ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం పర్యటన

కంది పంటను పరిశీలిస్తున్న ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం సభ్యులు..,రైతులతో సమావేశం నిర్వహిస్తున్న ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం.

అనంతపురం రూరల్,డిసెంబర్12ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం కందుకూరు గ్రామంలో ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం సభ్యులు పర్యటించి కరువు పరిస్థితిపై పరిశీలిన చేశారు. మంగళవారం ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం లీడర్ పంకజ్ యాదవ్,ఐఎఎస్, జాయింట్ సెక్రటరీ,డిఏ ఎఫ్,డబ్ల్యూ,జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్,ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం సభ్యులు పొన్నుస్వామి,మహేష్ కుమార్,కైలాష్ శంక్ల తదితరులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతు నారాయణప్పకు చెందిన కంది పంటను పరిశీలించి రైతులతో సమావేశం నిర్వహించారు.రైతులు అల్లు నారాయణప్ప,చిన్న వెంకటప్పలను ఏఏ పంటలు వేశారు ఎంత నష్టం వాటిల్లిందని వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతులురామలింగమయ్య, రామకృష్ణ, నరసమ్మలు పంట సాగు,పంట ఖర్చు నష్ట వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయాశాఖల అధికారులు వారిశాఖ పరిధిలోని నివేదికలను తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అశోక్‌కుమార్‌రెడ్డి,ఆర్‌డిఓ గ్రంధి వెంకటేష్,జెడి ఉమామహేశ్వరమ్మ,శాస్త్రవేత్త సహదేవరెడ్డి, హెచ్‌ఎల్‌సి ఎస్‌ఈ రాజశేఖర్, పశుసంవర్ధకశాఖ జెడి సుబ్రహ్మణ్యం,హార్టీకల్చర్ డిడి రఘునాథ రెడ్డి, పిడి ఫిరోజ్‌ఖాన్, ఇహషాన్‌బాషా, సతీష్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, నరసింహారెడ్డి, మద్దిలేటి,తిప్పేస్వామి,తహశీల్దార్ విజయలక్ష్మి, ఎంపిడిఓ పుల్లయ్య,ఏఓ సాయిలక్ష్మి,ఏఈఓలు మురళికృష్ణ,అలేఖ్య, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి,ఎడిసిసి బ్యాంక్ డైరెక్టర్ జనార్ధన్‌రెడ్డి,ఎంపిపి వరలక్ష్మి ఈశ్వరయ్య,వైఎస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి,మండల కన్వీనర్ గోవిందరెడ్డి,జెడ్పిటిసి చంద్రకుమార్, ఆకుతోటపల్లి ఎంపిటిసి కెపి.సోమశేఖర్‌రెడ్డి, కందుకూరు సర్పంచ్ ప్రశాంత్‌కుమార్,ఉప్పరపల్లి సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు,ఏపిఎం నల్లప్ప, ఏపిఓ చంద్రకళ, మండల స్థాయి అధికారులు, రైతులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

2024 ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో తెలుగుదేశంపార్టీని గెలిపించుకుందాం-ఉమా

-బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పాల్గోన్న ఉమా

బ్రహ్మసముద్రం డిశంబర్ 12 ప్రభాతవార్త,

బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం దృశ్యం

మండలంలోని పడమటి కోడిపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం తెలుగుదేశం మండల కన్వీనర్ శ్రీరాములు అధ్యక్షతన జరిగిన బాబు ష్యూరిటీభవిష్యత్తుకు గ్యారెంటి కార్యక్రమంకు మండల వ్యాప్తంగా నాయకులు కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్న కార్యక్రమంలో కళ్యాణదుర్గం తెలుగుదేశం ఇన్చర్జ్ మాదినేని ఉమామహేశ్వరనాయుడుకు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు కార్యక్రమంలో తెలుగుదేశం అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ హామీల కరపత్రాలను ప్రజలకు అందించి వైసీపి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి భవిష్యత్తు బాగుపడాలి,నిరుద్యోగులకు ఉద్యోగాలు రావాలంటే తెలుగుదేశం పార్టీని గెలిపించాలని ప్రజలకు వివరించారు.ప్రతిఒక్కరూ గతంలో జరిగిన అభివృద్ధిని గమనించి ప్రజలు తెదేపాకు ఓటువేసి గెలిపించాలని అన్నారు. వైసీపి పాలనలో రోడ్లు గుంతల మయం అయ్యాయని ప్రజలకు పన్నుల భారంలో ప్రజల నడ్డి విరిచి పన్నులు వసూలుకు పాల్పడుతూ శాశ్వతమైన అభివృద్ధిని పక్కనపెట్టి ప్రజలకు తీరని అన్యాయం చేస్తున్న వైసీపిని 2024లో గద్దెదింపాలని అన్నారు.మోసపూరిత హామీలను జగన్ ప్రజలకు చెప్పి 2019లో పార్టీని గెలిపించుకొన్నారని అన్నారు.గడిచిన నాలుగు సంవత్సరాలలో రైతులను మోసంచేసి డ్రిప్ పరికరాలు సబ్సిడీ అందించకుండా రైతులకు మరింతభారం అయ్యేలా చేశాడని రైతులను కష్టకాలంలో అదుకోవాల్సింది పోయి రైతులను పట్టించుకోకుండా పరిపాలన సాగించాడని రైతులకు వివరించారు.2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని అత్యదిక మెజారిటీతో గెలిపిచాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు.

మండల వ్యాప్తంగా మూతపడ్డ అంగన్‌వాడి కేంద్రాలు

-నిరవథిక సమ్మెలో అంగన్‌వాడీలు

తహశీల్దార్ కార్యాలయంముందు దర్నా చేస్తున్న అంగన్ వాడీలు

బ్రహ్మసముద్రం డిశంబర్ 12 ప్రభాతవార్త,

మండల వ్యాప్తంగా అంగన్‌వాడి కేంద్రాలకు తాళంవేసి సమ్మెలో పాల్గోన్న అంగన్‌వాడి కార్యకర్తలు, హెల్ఫర్‌లు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంముందు సిఐటీయూ అధ్వర్యంలో మండల వ్యాప్తంగా వున్న అంగన్‌వాడి కార్యకర్తలు,హెల్పర్‌లు నిరవధిక సమ్మెలో అంగన్‌వాడి సెంటర్‌లకు తాళంవేసి సమ్మెలో పాల్గోన్న కార్యక్రమంలో అంగన్‌వాడీలు మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలంటూ నినాదాలు చేశారు.పనిభారంతో అంగన్‌వాడీలు మానసికంగా కృంగిపోతున్నారని ప్రతీది యాప్‌లద్వారా అప్‌లోడ్ చేయాలని పనిభారం పెంచడమే కాకుండా చాలీచాలని జీతాలు ఇస్తూ మమ్మల్ని అవమానిస్తున్నారని మండిపడ్డారు పనికి తగిన జీతం 26వేలుకు పెంచాలి బకాయివున్న డిఏను వెంటనే అందించాలని అన్నారు.అనంతరం తహశీల్దార్‌కు వినతీ పత్రం అందించారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మాము అడిగిన ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే అంగన్‌వాడీలకు తాళాలు వేసి నిరవదిక సమ్మెచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని సెంటర్‌ల అంగన్‌వాడీలు,హెల్ఫర్‌లు పాల్గోన్నారు.

శ్రీ చిక్కనేశ్వర దేవాలయంలో అన్న వితరణ...

కణేకల్లు, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక అమావాస్య సందర్బంగా రాపా ప్రకాష్ వీరి కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా స్వామివారికి ఉదయాన్నే గంగపూజ, పంచామృతాబిషేకం, కుంకుమార్చన, రుద్రాబిషేకం, పుష్పఅలంకరణ, ఆకుపూజ, మహామంగళహారతి, తీర్థప్రసాద వినియోగం తదితర పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్బంగా వందలాది మంది భక్తాదులకు అన్న వితరణ చేపట్టరు.

సంబరాలు జరుపుకున్న టిడిపి నాయకులు...

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

సంబరాలు జరుపుకుంటున్న తెదేపా నాయకులు

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర 3వేల కిలోమీటర్లు పూర్తి అయిన సందర్బంగా మంగళవారం ఉదయం రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణఅధ్యక్షుడు పసుపులేటి నాగరాజు, కౌన్సిలర్ కురుబ ప్రశాంతి, మాజీ కౌన్సిలర్లు ముదిగల్లు జ్యోతి, పొరాళ్ల పురుషోత్తం, బండి భారతి, కడ్డిపుడి మాహబూబ్‌బాషా, బీగల ఉమ, జమీల్‌ఖాన్, ఇనాయత్, ఎస్సీ సెల్ మల్లి, కేడిమి తిప్పేస్వామి, వై. వెంకటేశులు, వేణు, పొరాల్ల ధనార్జున, యువత రమేష్, పైతోట అంజి, కావలి రవి తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి....

రాయదుర్గం రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

ఎంపిడిఓ కార్యాలయం ఎదుట భైఠాయించిన దృశ్యం

అంగన్వాడీ కార్యకర్తలకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చేవరకు పోరాటం ఆగదని సిఐటియూ నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న అంగన్వాడీ వర్కర్లకు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరియు వారి సమస్యలను పరిష్కరించే వరకు పోరాటం ఆగదని వారు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీ వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా రాయదుర్గం పట్టణంలో సిఐటియూ ఆధ్వర్యంలో స్థానిక వినాయకసర్కిల్ కూడలి నందు ఎంపిడిఓ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టి అనంతరం ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో భైఠాయించారు. ఈ సందర్బంగా మల్లికార్జున మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి వర్కర్ల సంక్షేమం పట్ల వారి సమస్యల పట్ల పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నాలుగున్నర సంవత్సరాలు గుదుస్తున్నా నేటికీ ఇచ్చిన హామీని అమలు చేయకుండా తుంగలో తొక్కడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, తెలంగాణ కన్నా అధనంగా వేతనాలు పెంచాలని, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యుటిని అమలు చేయాలని, మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చి మిని వర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలని, ప్రభుత్వం సంక్షేమ పథకాలను అంగన్వాడీ వర్కర్లకు వర్తింపజేయాలని రిట్రైర్మెంట్ బెనిఫిట్ కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేసి ప్రభుత్వం తాడోపేడో తేల్చుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు రాధమ్మ, ఉలిగమ్మ, శోభ పాల్గొన్నారు.

సిసి రోడ్డు నిర్మాణపనులు ప్రారంభం

లేపాక్షి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

సిమెండ్ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

మండల కేంద్రమైన లేపాక్షి బిసి కాలనీలో టిడిపి రాజ్యసభసభ్యుడు కనకమేడల రవికుమార్ నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణం పనులను టిడిపి మండల కన్వీనర్ జయప్ప ప్రారంభించారు. బిసి కాలనీలో రహదారులు గుంతలమయంగా మారడంతో ఆ ప్రాంత ప్రజలు రాత్రి సమయాల్లో ఇళ్లకు వెళ్లేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ దృష్టికి లేపాక్షి టిడిపి నాయకులు తీసుకెళ్లారు. వెంటనే ఎమ్మెల్యే బాలకృష్ణ మూడు లక్షల రూపాయలను సిమెంట్ రోడ్డు నిర్మాణానికి మంజూరు చేయించారు. సిసి రోడ్డు ఏర్పాటుకు కృషి చేసిన టిడిపి నాయకులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఆనంద్‌కుమార్, ఎన్‌బికె మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్యపద్ధతులు పాటిస్తే రాగిలో అధిక దిగుబడులు - ఏఒ

లేపాక్షి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

రాగిపంటను పరిశీలిస్తున్న ఎఒ శ్రీలత

రైతులు ప్రస్తుత సీజన్‌లో యాజమాన్యపద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి శ్రీలత పేర్కొన్నారు. మంగళవారం కుర్లపలి లో శ్రీరామప్ప అనే రైతు సాగుచేసిన రాగిపంటను ఆమె పరిశీలించారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల కారణంగా రాగిపంట ఆకులపై ఖండేకారామచ్చలతో అగ్గి తెగులు ఏర్పడిందన్నారు. ఈ తెగులు వల్ల ఆకులు పూర్తిగా ఎండిపోవడం జరుగుతుందన్నారు. రైతులు ఈ తెగులు నివారణకు 1.5 గ్రాముల ట్రైసైక్లోజోల్ లేదా కార్బనిజం మూడు గ్రాములు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం రాగి పంటను 3846 రూపాయల మద్దతు ధరతో కొనుగోలు చేస్తోందన్నారు. రైతులు మొక్కజొన్న పంటనే సాగుచేయకుండా మార్పిడి చేసి రాగిపంటను అధిక విస్తీర్ణంలో సాగుచేయాలన్నారు. విఎల్ 379 విత్తన రాగులు అన్ని ఆర్‌బికె కేంద్రాల్లో అందుబాటులో వున్నాయన్నారు. ప్రస్తుంత కొందరు రైతులు వేరుశనగ పంట వేయడం జరిగిందని అందులో వైరస్ వ్యాప్తిని నివారించేందుకు కాన్ఫిడర్ 60 మిల్లీ లీటర్లు ఎకరాకు పిచికారి చేయాలన్నారు. అదేవిధంగా ఆకుముడత నివారణకు వినాల్ఫాస్ 400 ఎంఎల్ మందు నీటితో కలిపి వేరుశనగ పంటపై పిచికారి చేయాలని ఏఒ రైతులకు సూచించారు.

మండల కేంద్రంలో అయ్యప్ప మాలధార స్వాములకు అన్నదానం

కుందుర్పి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

అయ్యప్ప మాల దారులకు అన్నదానం చేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని అయ్యస్వామి దేవాలయం మంజునాథ కాలేజ్ దగ్గర మంగళవారం మద్యాహ్నం రెండు గంటలకు దేవాలయంలో ప్రభు అన్నదాన ప్రభుగా జమ్మి చెట్టు కేశప్ప గంగాధర పుట్టిన రోజు సందర్భంగా భార్గవి వైఫ్ ఆఫ్ గంగాధర అన్నదానం చేయించారు. వారికి వారి కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు అయ్యప్పస్వాములు వాళ్ల కుటుంబ సభ్యులు అయ్యప్పస్విమి చల్లగా చూడాలని ఆకాంక్షించారు.

అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలి

- తహశీల్దారు కార్యాలయం వద్ద నిరవధిక సమ్మె రపారంభం

కుందుర్పి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ వర్కర్లు, తదితరులు

అంగన్‌వాడీ కేంద్రాలలో పని చేసే కార్యకర్తలు హెల్పర్లు వివిధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక తహశీల్దారు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు నిరవదిక సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చడం లేదని తప్పు బట్టారు. రేపటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ వర్కర్లు సమ్మెకు దిగనున్నారు. అంగన్‌వాడీ వర్కర్లు తమ డిమాండ్ల సాధన కోసం ప్రభుత్వంతో ఇవాళ జరిగిన చర్చలు విఫలంగా కావటంతో రేపటి నుంచి అంగన్‌వాడీ కేంద్రాలు మూసివెయ్యాలని మూడు ప్రధాన సంఘాలు పిలుపునిచ్చాయి. అంగన్‌వాడీ సంఘాల పిలుపు మేకు మంగళవారం కుందుర్పి తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్లు ధర్నా చేపట్టారు. జీతాల పెంపు, గ్రాడ్యూటీ తదితర డిమాండ్ల పై సమ్మెకు అంగన్‌వాడీ వర్కర్లు పిలుపునిచ్చారు.

నిరవదిక సమ్మెకు తపాళ ఉద్యోగులు

బెలుగుప్ప, డిసెంబర్ 12 ప్రభాతవార్త

పోస్టల్ ఉద్యోగులు నిరసన తెలుపుతున్న దృశ్యం

మండల కేంద్రంలోని తపాళ కేంద్రంలో మంగళవారం మండలంలో పని చేస్తున్న ఉద్యోగులు నిరవదిక సమ్మెను కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాలకు సంబంధించిన తపాళా ఉద్యోగులకు కేంద్ర సంఘాల పిలుపు మేరుకు 7వ వేతన కమిటీలో అమలు కాని అంశాలపై ఇప్పటికీ మూడంచెల కార్యక్రమాన్ని పూర్తి చేశ్మాని, తపాళ ఉన్నతాధికారులు చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారని, కేంద్రం దృష్టికి పార్లమెంట్ సభ్యుల ద్వారా సమస్యలను తీసుకెళ్లి పరిష్కరించే విధంగా కార్యరూపం దాల్చిందన్నారు. ఈ తపాళా ఉద్యోగుల 8 డిమాండ్లతో కూడి ఉన్నాయన్నారు. వీటిని పరిష్కరించకపోతే నిరంతరం సమ్మె చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శివానంద, జయరాములు, విమలానాయక్, గ్రామాలకు సంబంధించిన తపాలా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఆహార భద్రతా చట్టంపై ప్రత్యేక సమావేశం

పుట్టపర్తి, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఈ నెల 13వ తేది జిల్లా విజిలెన్స్ కమిటీ ఆహార భద్రత చట్టం 2017 అమలుపై జిల్లా స్థాయిలో ఏ విధంగా అమలు అవుతున్నాయో సమీక్ష సమావేశం జరుగుతుందని డిఆర్ఓ కొండయ్య ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్‌లోని స్పందన సమావేశమందిరంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఉదయం 11:30 గంటలకు ఈ కార్యక్రమంను ఉమ్మడి జిల్లా జడ్పి ఛైర్మన్, హిందూపురం పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర కమిటీ మెంబర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు జిల్లాలోని సివిల్ సప్లై అధికారులు తదితరులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె

బెలుగుప్ప, డిసెంబర్ 12 ప్రభాతవార్త

తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తున్న అంగన్‌వాడీలు

మండల కేంద్రంలో మండలంలో, గ్రామాల్లో పని చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది మంగళవారం సమ్మె నిర్వహించారు. ఈ సందర్భంగా తహశృల్దారు కార్యాలయం ఎదుట నిర్వహించారు. ఈసందర్భంగా మండల ప్రాజెక్టు అధ్యక్షురాలు సత్యవతి మాట్లాడుతూ.. అంగన్‌వాడీలలో ఉన్న గర్భవతులకు, బాలింతలకు 0 నుంచి 6 బసంవత్సరాల పిల్లలకు సరపడని సరుకులు అందడం లేదని, అంగన్‌వాడీ వర్కర్లు వాపోతున్నారు. డీజిల్, గ్యాస్, పెట్రోలు, ఆర్టిసి, రైలు చార్జీలు పెంచుతునానరే తప్పా అంగన్‌వాడీ వర్కర్ల వేతనాలు పెంచడం లేదని తెలిపారు. అంగన్‌వాడీలలో పని చేస్తున్న ఉద్యోగులకు యాపులు పెట్టి అధిక శ్రమతో పని చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ కంటే వేతనాలను ఎక్కువ ఇవ్వాలని 2022 సంవత్సరంలో సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం వేతనాలను పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగమ్మ, యశోధ, చంద్రకళ, కర్రబసమ్మ, నాగమణి, సుధ, జ్యోతి పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలంటూ గ్రామీణ తపాల ఉద్యోగుల సమ్మె

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

నిరసన తెలుపుతున్న తపాల ఉద్యోగులు

కేంద్ర సంఘాల పిలువుమేరకు గ్రామీణ తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. మంగళవారం ఈ మేరకు పుట్టపర్తి తపాలా కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల తపాల ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మెలోని డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ ఈ సమ్మె చేస్తున్నట్లు వారు తెలిపారు. ముఖ్యంగా సివిల్ సర్వెంట్ హోదా వెంటనే ఇవ్వాలని, 12, 24, 36 అదనపు ఇంక్రిమెంట్లు అమలు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ 5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కుటుంబ సభ్యులతో సహా వైద్యఖర్చులు కల్పించాలని తెలిపారు. అదే విధంగా కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సు చేసిన బచ్చింగ్ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ తపాల ఉద్యోగులు అల్లాబకాష్, ప్రసాద్, మౌలాలి, భారతి, జనరల్ సెక్రెటరీ నాగరాజు, సెక్రెటరీ జనార్ధన్,అధ్యక్షులు మునాఫ్, ఎంఇజిబిఎస్, ఎఐజిడిఎస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలంటూ గేట్‌మీటింగ్

పుట్టపర్తిటౌన్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

గేట్‌మీటింగ్ నిర్వహిస్తున్న ఎన్‌ఎంయు నాయకులు

రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అన్ని డిపోలలో ఆర్‌టిసి ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూనేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై యాజమాన్యం మొండివైఖరి అవలంభిస్తున్నదన్నారు. ముఖ్యంగా స్కేల్ అరియర్స్ చెల్లించాలని, సెప్టెంబర్ 2022 సంవత్సరం నుండి రావాల్సిన నెలసరి ఇన్సెంటివ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎఎస్ ఇంక్రిమెంట్లో సకాలంలో కలపాలని, దీర్ఘకాలంగా పెడింగ్‌లో ఉన్న అప్పిల్స్‌ను సత్వరమే పరిష్కరించాలన్నారు. అన్ని కేటగిరిల్లో ఖాళీలను ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని, అన్ని గ్యారేజీల్లో నార్మ్స్ ప్రకారం స్టాఫ్ పొజిషన్ తెప్పించాలని, అన్ని గ్యారెజీల్లో టూల్స్ అండ్ మెటీరియల్స్ తెప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఉపాధ్యక్షులు శంకర్, సహాయ కార్యదర్శి శ్రీరామ్ నాయక్, సాయి జిల్లా కార్యదర్శి షబ్బీర్, డిపో అధ్యక్షులు శివశంకర్, గంగులయ్య తదితరులు పాల్గొన్నారు.

చిరుత దాడులలో భయం భయం కథనానికి స్పందన

కంబదూరు,డిసెంబర్ 12,ప్రభాతవార్త:

గ్రామంలో పర్యటించిన అటవీశాఖ అధికారులు

వార్త ప్రభావం

కంబదూరు ప్రాంతంలో చిరుతల దాడులతో భయం భయం అనే కథనం సోమవారం రోజున వార్త జాతీయ దినపత్రికలో ప్రచురితమయింది. ఈ కథనానికి స్పందించిన ఆటవీ శాఖ అధికారులు మంగళవారం రాత్రి 7 గంటల సమయంలో చిరుత సంచరిస్తున్న ప్రాంతాల్లో అటవీ శాఖ అధికారులు పర్యటించి చెట్లపోదలను పరిశీలించారు.ఈ సందర్బంగా వారు పశువుల కాపరులతో మాట్లాడుతూ వారికి అవగాహన కల్పించారు.పోలాలకు వెళ్లె రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అంతేకాకుండా చిరుత దాడిలో పశు నష్టం వాటిల్లితే అటవీ శాఖ అధికారులకు వెంటనే సమాచారం అందించాలని కోరారు.అనంతరం వారు మాట్లాడుతూ గ్రామాల్లోకి చురుతలు సంచరించకుండా అటవీ శాఖ తరుపున చర్యలు తీసుకుంటామని మీడియాకు తెలిపారు.ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శాన్వాజ్,మండల బీట్ అధికారి రామేశ్వరమ్మ తదితర అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఊబిలో చిక్కుకున్న అవును రక్షించిన ప్రజలు

- ఎట్టకేలకు చికిత్స అందించిన పశువైద్య సిబ్బంది

కంబదూరు,డిసెంబర్ 12,ప్రభాతవార్త:

ఆవును రక్షించిన ప్రజలు

కంబదూరు చెరువు ప్రాంతంలో అవు ఊబిలో చిక్కుకున్నట్లు సోమవారం పలు వార్తపత్రికల్లో సామాజిక మాధ్యమాల్లో వార్త ప్రచురితం కావడంతో స్పందించిన ప్రజలు మంగళవారం తెల్లవారుజామున ఆవును ఊబి నుంచి బయటకు తీసి రక్షించారు.అనంతరం విషయం తెలుసుకున్న పశు వైద్యశాఖ అధికారులు ఉదయం 10 గంటల సమయంలో ఏడి నాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో పశు సంచార వాహనం ద్వారా ఆవుకు ప్రత్యేక చికిత్స అందించారు.పలువురు ప్రజలు పశువైద్య సిబ్బందిని అభినందించారు.

అన్నదానానికి విరాళం

హిందూపురం టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

కిషన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

పట్టణంలోని బెంగుళూరురోడ్డులో వెలసిన శ్రీఅయ్యప్పస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన కార్యక్రమానికి పట్టణానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగి భవాని కిషన్‌రెడ్డి తన సోదరి మానసాప్రదీప్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకుని 10 వేల రూపాయలను అన్నదాన కమిటీ సభ్యులకు విరాళంగా అందచేశారు. ఈ సందర్బంగా కమిటీ సభ్యులు దాత కిషన్‌రెడ్డిని సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

కోటగుడ్డం గ్రామంలో మంచినీటి ఎద్దడి

కంబదూరు,డిసెంబర్ 12,ప్రభాతవార్త:

మండల పరిధిలోని కోటగుడ్డం గ్రామంలో గత రెండు నెలల నుంచి మంచినీటి సమస్య నెలకోని ఉందని గ్రామస్తులు మంగళవారం మీడియాకు తెలిపారు.అవసరాల కోసం నీరు దోరక్క పంట పోలాలకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నామని కొంత మంది మహిళలు బాధను వ్యక్తం చేశారు.సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికి మరి ఏమాత్రం పట్టించుకోలేదని తెలియజేశారు.ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి కోటగుడ్డం గ్రామంలో ఉన్న నీటి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

విడపనకల్లు, డిసెంబర్ 12 ప్రభాతవార్త


అవగాహన కల్పిస్తున్న డాక్టర్

మండలంలోని పాల్తూరు గ్రామంలో మంగళవారం వైద్యాధికారి శివశంకర్‌నాయక్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలకు వైద్యసిబ్బంది అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు గుర్తించడానికి ఇంటింటికి తిరికి రక్త నమూనాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా వుంచుకోవాలన్నారు. నీటి డ్రమ్ములపై మూతలు పెట్టాలన్నారు. వారానికి ఒకమారు డ్రమ్ములు శుభ్రం చేసుకోవాలన్నారు. రాత్రి వేళల్లో దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వ్యాధి నిరోధక టీకాలు గర్భవతులు, చిన్నారులు వేయించుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరాంరెడ్డి, గ్రామ సర్పంచు బ్యూలారాణి, పబ్లిక్ హెల్త్ నర్స్ పిహెచ్‌ఎన్ జి.నాగమ్మ, హెల్త్ సూపర్‌వైజర్లు సుధాకర్, యశోధ, హెల్త్ అసిస్టెంట్లు సుధాకర్, వాసు, మధు, ల్యాబ్ టెక్నీషియన్ ఈశ్వర్‌నాయక్, ఎఎన్ఎం శ్రావణి, కళావతి, అనిత, వాహిని, సీతమ్మ, రామలింగమ్మ, శైలజ, మంజుల, ఎంఎల్‌హెచ్‌పి అలేఖ్య, విజయనిర్మల, శ్రీనాథ్, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

తేదేపా నాయకుల నిరసన

విడపనకల్లు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

హంద్రీనీవా కాలువ నుండి గుంతకల్లు బ్రాంచ్ కెనాల్‌కు సాగు నీరు విడుదల చేయాలని తేదేపా నాయకులు మండల వ్యాప్తంగా వున్న ఆయా గ్రామ సచివాలయాల ఎదుట మంగళవారం నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. మండల నాయకులు కలిసి వైకాపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన వ్యక్తం చేశారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని మండిపడ్డారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యదర్శులకు వినతిపత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో తేదేపా మండల కన్వీనర్ చిన్నమారయ్య, హనుమంతు, సినిమా రామాంజినేయలు, సర్పంచు చంద్రశేఖర్, నాగరాజు, జయరాం, వడ్డె సుంకన్న, ఎర్రిస్వామి, రాజేష్, సుధాకర్, ఆది, శీనా, రామాంజినేయులు, తదితరులు పాల్గొన్నారు.

తెదేపాతో రాష్ట్రం బాగుపడుతుంది -మాజీమంత్రి పల్లె

బుక్కపట్నం రూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ద్వారానే రాష్ట్రం బాగుపడుతుందని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాత్రి బాబా షూరిటీ, భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల పరిధిలోని కొత్తకోట గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్బంగా పల్లె మాట్లాడుతూ, రాష్ట్రంలో టిడిపిని అధికారంలోకి తీసుకురావడం ద్వారా మీ భవిస్యత్తుకు గ్యారెంటీ లభిస్తుందని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందరికీ అందుతాయన్నారు. సంక్షేమం ముసుగులో వైసిపి చేస్తున్న దోపిడిని అందరూ గుర్తించి వచ్చే ఎన్నికల్లో టిడిపి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్‌రెడ్డి, జయరాం, మహిళా అధ్యక్షురాలు లావణ్య, ఎస్‌సి ఎస్‌టి అధ్యక్షురాలు యశోదమ్మ, మంజు, చింతకాయల కేశప్ప తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి అభివృద్ధికి కృషి

బుక్కపట్నంరూరల్, డిసెంబర్ 12, ప్రభాతవార్త

ఆసుపత్రిలో సౌకర్యాలగురించి ఆరా తీస్తున్న ఛైర్మన్, ఎంపిపి శ్రీధర్ రెడ్డి

మండల కేంద్రమైన బుక్కపట్నంలోని ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి అన్ని విధాల కృషి చేస్తున్నట్లు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్, ఎంపిపి శ్రీధర్ రెడ్డి, జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డిలు తెలియజేశారు. మంగళవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో చర్చించి ఈ మేరకు పలు తీర్మాణాలు చేశారు. అనంతరం ఆసుపత్రి సదుపాయాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం కె.సి.కుళ్ళాయప్ప నాయక్, వైస్ ఎంపిపి పతాంజలి, ఎంపిటిసి ఈశ్వర్‌రెడ్డి, వైద్యులు డా.సునీల్, సూపర్‌వైజర్ రాంమోహన్, శాంతి, ఎఎన్ఎంలు, ఆశాలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీని నిలుపుకోవాలి

- టిడిపి బిసి సెల్ నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్న డిమాండ్

అనంతపురం అర్బన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

జగన్‌మోహన్‌రెడ్డి అంగన్‌వాడీ అక్కా చెల్లెమ్మలకు అధికారంలోకి రాగానే తెలంగాణ ప్రభుత్వం కాన్న వేతనం ఎక్కువగా చెల్లిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని చేపట్టిన సమ్మెకు తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ జిల్లా అధ్యక్షురాలు దలవాయి రమాదేవి, టిఎన్టఇయుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వడ్డే వెంకటేష్, జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మి నరసింహులు, టిడిపి బిసి సెల్ రార్ష్ర అధికార ప్రతినిధి దళవాయి వెంకటనారాయణ, బిసి సెల్ నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్న, టిఎన్టఇయుసి నగర అధ్యక్షులు పూల బాషా, ప్రధాన కార్యదర్శి సాయికుమార్ తదితరులు సంఘీభావం తెలిపారు. అనంతరం దళవాయి రమాదేవి సమ్మెకు రూ.10వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని శిభిరంలో అందించారు. ఈ సందర్భంగా బిసి సెల్ నగర అధ్యక్షులు సిమెంట్ పోలన్న మాట్లాడుతూ.. గతంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు 4200 ఉన్న వేతనాన్ని 9వేలకు పెంచి ఇచ్చారన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పౌష్టికా హారం అందక, శిశు మరణాలు తగ్గించాలని ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నప్ప టికీ, బడ్జెట్ కేంద్ర ప్రభుత్వం పంపుతున్నా.. జగన్‌ప్రభుత్వం నిర్వీర్యం చేయడం దారుణమన్నారు. టీడీపీ హయాంలో అంగన్‌వాడీ అక్కా చెల్లెమ్మలకు పనిభారం లేకుండా అనేక సంక్షేమ పథకాలను అందించడం జరిగిందని, ప్రస్తుత వైసీపీ పాలనలో అంగన్‌వాడీ లను ఉద్యోగులు లాగా ప్రస్తావిస్తూ, రేషన్‌కార్డులను తొలగించి సంక్షేమ ఫలాలను దూరంచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్‌వాడీల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం టిడిపి అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.

నిరసన తెలియజేస్తున్న టిడిపినేతలు తదితరులు

ఉపాధ్యాయులను మోసం చేసిన వైకాపా

- జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్

అనంతపురం ఓల్డ్‌టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ఉపాధ్యాయులను వైకాపా మోసం చేసిందని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన నగరంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న బోయ మల్లేష్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆత్మహత్యాయత్నానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. సమాజంలో గౌరవప్రదంగా బ్రతుకుతున్న ఉపాధ్యాయులు ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచా ్చడన్నారు. సిపిఎస్ రద్దు చేయకుండా వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం చేస్తున్న వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఉపాధ్యాయుడు బోయ మల్లేష్‌ను ఆయన పరామర్శించారు. అదేవిధంగా మల్లేష్ కుటుంబసభ్యులు ధైర్యంగా వుండాలని జనసేన పార్టీ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు.

అనంతరం ఆయన వైద్యులతో మాట్లాడి మల్లేష్‌కు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. గతంలో 1వతేదీ వచ్చే జీతాలు ప్రస్తుతం 15వతేదీ వచ్చినా రావడం లేదన్నారు. ఇప్పటికైనా జగన్‌మోహన్‌రెడ్డి మేలుకుని ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అదేవిధంగా నిన్న జరిగిన విశాఖపట్టణంలో జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు ప్రజల కోసం విశాఖ ట్రైకోడ్ జంక్షన్ తెరవాలని కోరితే ప్రభుత్వం అప్రజాస్వామికంగా అరెస్ట్ చేస్తారా అని నిలదీశారు. వెంటనే ప్రభుత్వం విశాఖపట్టణం ట్రైక్వాన్ సెంటర్ రహదారి పునరుద్దరించాలన్నారు. మరొక్కమారు జనసేన నాయకులు, వీరమహిళలను అరెస్ట్ చేస్తే ఊరుకునేదిలేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా సహాయ కార్యదర్శులు అవుకు విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, జక్కిరెడ్డి ఆదినారాయణ, మేదర వెంకటేష్, హుస్సేన్, దరాజ్‌బాష, అంజి, సంపత్, అశోక్, పెండ్లిమర్రి శీన, హరి, విజయ్‌దేవరాయల్, నౌషాద్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయున్ని పరామర్శిస్తున్న టిసి వరుణ్

ఘనంగా వడ్డే శ్రీనివాసులు జన్మదిన వేడుకలు

వడ్డే శ్రీనివాసులు నిండునూరేళ్ళు సంతోషంగా జీవించాలి వైకాపా నాయకులు.

అనంతపురం రూరల్, డిసెంబర్12ప్రభాతవార్త:

అనంత జిల్లా వైఎస్సార్‌సిపి జిల్లా అధికార ప్రతినిధి, కక్కలపల్లి కాలనీ ఎంపిటిసి2 వడ్డే శ్రీనివాసులు జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, వైకాపా నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మంగళవారం వడ్డే శ్రీనివాసులు జన్మదిన వేడుకలను ఆయన నివాసంలో రూరల్ మండల నాయకులు ఆయనకు పుష్పగుచ్చాలు అందజేసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనంత జిల్లా వైఎస్సార్‌సిపి జిల్లా అధికార ప్రతినిధి, కక్కలపల్లి కాలనీ ఎంపిటిసి2 వడ్డే శ్రీనివాసులు జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల వైకాపా నాయకులు ఘనంగా నిర్వహిస్తుకోవడం జరిగిందన్నారు. వడ్డే శ్రీనివాసులు నిండునూరేళ్ల ఆరోగ్యంగాను, కుటుంబ సభ్యులతో సంతోషమంగా జీవించాలని ఆ దేవుని కోరుకోవడం జరుగుతుందన్నారు.

పుట్టినరోజు సందర్బంగా కేక్ కట్ చేస్తున్న వడ్డే శ్రీనివాసులు.

పాఠశాలల పనివేళల సమయాలలో మాత్రమే అనంత సంకల్పం అమలు చేయాలి

- లేని పక్షంలో బహిస్కరిస్తాం : ఫోర్టో నేతలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

అనంతపురంజిల్లా ఫోర్టో నేతల ఆధ్వర్యంలోజిల్లా విద్యాశాఖ ఏడి కృష్ణయ్యకి అనంత సంకల్పం పై వినతపిత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్రచైర్మన్ కరణం హరికృష్ణ, ముఖ్య సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పెద్దన్న, జిల్లా చైర్మన్ లక్ష్మినారాయణ, సెక్రెటరీ జనరల్ వెంకటనారాయణరెడ్డి, నాయకులు ఆదిశేషయ్య, కిష్టప్ప, వేణుగోపాల్, శివయ్య, పివి శ్రీనివాసులు, ఆపస్ ఎర్రిస్వామి తదితరులు మాట్లాడుతూ.. పాఠశాలల పని వేళల సమయాలలో మాత్రమే అనంత సంకల్ప యాత్ర అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో బహిష్కరిస్తామని హెచ్చరించారు. ఆఘమేఘాల మీద అనంత సంకల్పం పేరుతో 10వ తరగతి విద్యార్థులకు వంద రోజుల కార్యక్రమం అమలు చేయాలంటూ ఉత్తర్వులు వెలువడ్డాయని వివరించారు. ఈ సందర్భంగా అధికారులకు వినతిపత్రం అందించారు.

అనంత సంకల్పంను సెలవుల్లో మినహాయించాలి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

10వ తరగతి పరీక్ష ఫలితాల ఉత్తీర్ణత శాతం పెంచడానికి నిర్వహిస్తున్న అనంత సంకల్పం కార్యక్రమాన్ని ఆదివారం సెలవు దినములో మినహాయించాలని కోరుతూ ఏపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు ఆధ్వర్యం లో మంగళవారం ఎడి కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సిరాజుద్దీన్, రాష్ట్ర కౌన్సిలర్ వెంకటరమణ, పామిడి మండల ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు, నాయకులు సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఏడికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఆంజినేయస్వామి స్థలానిన పరిశీలించిన ఎస్పీ మాధవరెడ్డి

ఆంజినేయ స్వామి దేవాలయ స్థలానిన పరిశీలిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

రొద్దం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

పోలీస్‌స్టేషన్ పక్కనే ఉన్న పెద్ద ఆంజినేయస్వామి దేవాలయ స్థలా నిన మంగళవారం ఎస్పీ మాధవరెడ్డి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా దేవాలయ స్థలాన్ని పోలీస్‌స్టేషన్‌కు సంబంధించిన స్థలానిన విడివిడిగా పరిశీలించారు. గుడి స్థలాన్ని పోలీస్‌స్టేషన్ పరిధిలోకి తీసుకుని పోలీస్‌స్టేషన్ సంబంధించిన స్థలాన్ని దేవాలయానికి ఇచ్చే విధంగా అర్చకులు దిరీష్ ఎసీప మాధవరెడ్డికి తెలియజేశారు. గుడి స్థలం పరిశీలించడానికి ఎస్పీ మాధవరెడ్డి రావడంతో గ్రామస్తులు భక్తులు పెద్ద ఎత్తున అక్కడికి తరలి వచ్చారు. గుడి స్థలాన్ని పోలీస్‌స్టేషన్ పరిధిలోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు చెందిన స్థలాన్ని గుడికి అందే విధంగా చూడాలని ఎస్పీకి విన్నవించుకోవడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిపి చంద్రశేఖర్, ఎన్.నారాయణరెడ్డి, మారుతిరెడ్డి రవిశేఖర్‌రెడ్డి గ్రామస్తులు భక్తులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మ విమర్శ చేసుకోకుండా అబాండాలా..?

- ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

వేతనాలు ఆలస్యంగా రావడం, సిపిఎస్ రద్దు, పని ఒత్తిడి వంటి కారణాల చేత ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఉపాధ్యాయుడు మల్లేష్ సమస్యను పరిష్కరించి తన లోపాలపై ఆత్మ విమర్శ చేసుకోకుండా మల్లేష్‌పై అబాండాలు వేయడం ఆపాలని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వంపై మండి పడ్డారు. అనంతపురంజిల్లాకు చెందిన ఉపాధ్యాయుడు మల్లేష్ వేతనాలు ఆలస్యంగా రావడం వల్ల బ్యాంకు రుణాలు సకాలంలో చెల్లించకపోవడం, సిపిఎస్ రద్దు కాదన్న బాధ, విపరీతమైన పని ఒత్తిడి కారణంగా ఆత్మహత్య యత్నానికిపాల్పడ్డారని, అయితే ప్రభుత్వం తన లోపాలను కప్పి పుచ్చుకోవడానికి అతని వ్యక్తిగత కారణాలను చూపడం భావ్యంకాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం కన్నులు తెరవాలని ఉపాధ్యాయులపై దుష్ప్రాచారాలకు పాల్పడకుండా వారికి రావాల్సిన ఆర్థిక బకాయిలు, సిపిఎస్ రద్దు వంటి అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగామారుతినాయుడు నియామకం

అనంతపురం సిటి, డిసెంబర్ 12 ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్య దర్శిగా వర్ల మారుతినాయుడుని నియమిస్తూ ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. వైఎస్ఆర్‌సి ఆవిర్భావం నుంచి క్రియాశీలకంగా పని చేస్తున్న మారుతినాయుడుని యువజన విభాగం రాష్ట్ర కమిటీలో కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర కమిటీలో తన నియామకానికి కృషిచేసిన ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి, రాష్ట్ర ప్రాథమిక విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లాలో యువజన విభాగానిన బలోపేతంచేసి 2024 ఎన్నికల్లో మరోమారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేల గెలుపుకోసం కృషిచేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతను అప్పగించిన పార్టీ రాష్ట్ర నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మారుతినాయుడుని కలిసి రాష్ట్ర కమిటీలో నియమితులైనందుకు శుభాకాంక్షలు తెలియజేశారు.

మారుతినాయుడు

అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

- డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు

రాప్తాడు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండల పరిధిలోని హంపాపురం గ్రామ సమీపంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీలో ఓటు అవేర్‌నెస్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో భాగంగా నీ ఓటు నీ హక్కు అనే ప్రోగ్రామ్ జరపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా అనంతపురం జిల్లా డిప్యూటీ కలెక్టర్ ఎన్.వెంకటేశ్వర్లు, తాహశీల్దారు సి.మునివేలు ముఖ్య అతిథిగా విచ్చేసి 18 సంవత్సరాలు నిండిన వారు ప్రతి ఒక్కరూ ఓటును రిజిస్ట్రర్ చేసుకుని, ఓటు హక్కు పొంది, ఓటును వినియోగించాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్‌విఐటి కాలేజ్ మేనేజింగ్ డైరెక్టర్ వెన్నపూస రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. భవిష్యత్తులో యువత యొక్క ప్రాధాన్యత గురించి చెబుతూ యువత దేశ భవిష్యత్తు అని కావున ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోప్రిన్సిపాల్ టి.సూర్యశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు

సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోండి

- ఎస్పీ మాధవరెడ్డి

రొద్దం, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండలంలోని సమస్యాత్మక గ్రామాలను గుర్తించి ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ మాధవరెడ్డి ఎస్సై వలి బాషాకు సూచించడంజరిగింది. ఈసందర్భంగా మంగళవారం ఎస్పీ మాధవరెడ్డి రొద్దం పోలీస్‌స్టేషన్‌కు ఆకస్మికంగా తనిఖీ చేసి పోలీస్‌స్టేషన్‌లో చుట్టూ ఉన్న ఆవరణంను పలు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశాడు. మండలంలోని 63 గ్రామాలలో సమస్యాత్మక గ్రామాలను ఆయా గ్రామాల్లో ఎన్నికల రాబోతున్నతరుణంలో ఎప్పటికప్పుడు నిఘా ఉంచి గొడవలు జరగకుండా రౌడీ షీటర్లను కనిపెడుతూ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలలో ప్రజలతో మమేకమై స్నేహభావంతో ఉండాలని ప్రజల కోసం వారానికి ఒక రోజు పల్లె నిద్ర కార్యక్రమం చేపడుతున్నామన్నాడు. కర్ణాటక సరిహద్దు దగ్గర్లోనే ఉండడంతో ఎలాంటి అసాంఘీక కార్యక్రమాలు జరగకుండా మట్కా పేకాట, కర్ణాటక నుంచి మద్యం తీసుకురావడం లాంటి కార్యక్రమాలు ఎవరు చేపట్టిన కఠిన చర్యలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ హుస్సేన్ పీరా, సిఐ రాజా, రమేష్, ఎస్సై వలి బాషా, జమేధార్ నాగరాజు, హెడ్‌కానిస్టేబుల్ కాంతప్ప, మారుతి గోపాల్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కరువు పరిస్థితిపై ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం సమీక్ష

- జిల్లాకు రూ.330 కోట్ల సాయం అందించాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

సమీక్షా సమావేశాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.గౌతమి

పుష్పగుచ్ఛం అందచేస్తున్న దృశ్యం

అనంతపురం కలెక్టరేట్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో మంగళవారం ఆంధ్రప్రదేశ్ కరువు పరిస్థితిపై ఎపిఎస్‌డిఎంఎ డిజాస్టర్ మేనేజ్మెంట్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్‌లతో కలిసి ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం లీడర్ పంకజ్‌యాదవ్, జాయింట్ సెక్రటరీ డిఏఎఫ్‌డబ్ల్యు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం మెంబర్లు పొన్నుస్వామి, మహేష్‌కుమార్, కైలాష్‌శంక్ల, దేవేంద్రరావు, ప్రదీప్‌కుమార్, అంజు భసేరా, అనురాధబతన, సంతోష్, ఆర్.సంజీత్‌కుమార్, అనురాగ్‌దీక్షిత్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం లీడర్ పంకజ్‌యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితిపై పూర్తిస్థాయ వివరాలు ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు.

జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద వంద రోజుల కంటే అదనంగా పనిదినాలు కల్పించే అవకాశం వుంటే పరిశీలన చేయాలన్నారు. కరువు పరిస్థితులపై నివేదికలు సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా ఎపిఎస్‌డిఎంఎ డిజాస్టర్ మేనేజ్మెంట్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మాట్లాడుతూ 2023-24 నైరుతి రుతపనాలకు సంబంధించి రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులపై సంబంధిత వివిధ జిల్లాల కలెక్టర్ల నుండి వచ్చిన ప్రతిపాదనలు అనుగుణంగా రాష్ట్రంలో 7జిల్లాల్లోని 103 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల ప్రకారం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామన్నారు. ఆ కమిటీ రాష్ట్రంలోని 7జిల్లాల్లో మూడు రోజుల పాటు పర్యటించి కరువు నివారణ కోసం కేంద్ర ప్రభుత్వ సహాయం కోసం 659 కోట్ల ప్రతిపాదనలు పంపించామన్నారు. అనంతపురం జిల్లాలో, బుధవారం కర్నూల్, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, మిగిలిన జిల్లాల్లో పరిశీలించి ఈ నెల 15వతేదీన విజయవాడలో రాష్ట్ర చీఫ్ సెక్రటరీతో సమావేశంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన అంశాలపై కమిటీ సిఎస్‌కు తెలియచేస్తామన్నారు. అనంతపురం జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ జిల్లాలో కరువు పరిస్థితుల నేపథ్యంలో 330 కోట్ల ఆర్థిక సాయం అందించాలన్నారు. వ్యవసాయానికి సంబంధించి 158.63 కోట్లు, ఉద్యానశాఖకు సంబంధించి 43.17 కోట్లు, పశుసంవర్ధకశాఖకు 1.74 కోట్లు, రూరల్ వాటర్ సప్లైకి 7.04 కోట్లు, అర్బన్ వాటర్ సప్లైకి 2.72 కోట్లు, డ్వామా శాఖ పరిధిలో వివిధ పనులకు 116.52 కోట్ల రూపాయల ఆర్థికసాయం అందించాలన్నారు. జిల్లాలో 31 మండలాలు వుండగా 22.41 లక్షల జనాభా వున్నారని, 3 రెవెన్యూ డివిజన్లు, 5 మున్సిపాలిటీలు, ఒక కార్పోరేషన్, 503 రెవెన్యూ గ్రామాలు వున్నాయన్నారు. అనంతపురం జిల్లా అత్యంత వెనుకబడిన జిల్లా అని ఖరీఫ్-2023కి సంబంధించి జిల్లాలో 31 మండలాల్లో 28 మండలాలను ప్రకటించడం జరిగిందన్నారు. అంతకుముందు కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో రాష్ట్రంలోని అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూల్, నంద్యాల, చిత్తూరు, అన్నమయ్య, ఎన్‌టిఆర్ జిల్లాల్లో నెలకొన్న కరువు పరిస్థితులపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం లీడర్ పంకజ్‌యాదవ్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎస్‌డిఎంఎ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ నాగరాజు, పశుసంవర్ధకశాఖ అదనపు సంచాలకులు ఎస్.వెంకట్రావు, డిఆర్‌ఒ గాయత్రీదేవి, సిపిఒ అశోక్‌కుమార్‌రెడ్డి, ఆర్డీఒ గంధ్రి వెంకటేష్, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, నగరపాలక సంస్థ కమీషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటి కలెక్టర్ ఆనంద్, రేకులకుంట ఏఆర్ఎస్ ప్రధాన శాస్త్రవేత్త సహదేవరెడ్డి, ఆర్డీఎంఎ పివిఎస్ఎన్ మూర్తి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, డిపిఒ ప్రభాకర్‌రావు, హెచ్ఎల్‌సి ఎస్ఇ రాజశేఖర్, పశుసంవర్ధకశాఖ జెడి సుబ్రమణ్యం, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఏపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్‌బాష, పబ్లిక్‌హెల్త్ ఈఈ సతీష్‌రెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, డిఎస్ఒ శోభారాణి, ఎఒ శ్రీధర్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ పుణ్యవతి, వివిధశాఖల రాష్ట్ర, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కర్ణాటక-ఆంధ్ర సరిహద్దు రేఖ పున: సర్వే జరపండి

- బెళగావిలో విధానసభ సమావేశాల్లో ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

బళ్లారి, డిసెంబర్12, ప్రభాతవార్త; కర్ణాటక-ఆంధ్రప్రదేశ్ నడుమ బళ్లారి జిల్లాలో సరిహద్దు రేఖను గుర్తించిన సమీక్షలో సాంకేతిక లోప దోషాలున్నాయని, మరొకసారి సర్వే జరిపి రాష్ట్ర సరిహద్దును గుర్తించి రక్షించాలని బళ్లారి సిటీ ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బెళగావిలో సువర్ణసౌధలో జరుపుతున్న శీతాకాలపు అసెంబ్లీ సమావేశాల్లో ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం దృష్టికి ఈ అంశాన్ని తీసుకొచ్చారు. గతంలో బీజేపీ ప్రభుత్వం హయాంలో జరిగిన అక్రమ మైనింగ్ కార్యకలాపాల్లో ఆంధ్రప్రదేశ్‌లో ఇనుప ఖనిజం గనులు లీజుకు పొందిన కొందరి కుతంత్రంతో అవైజ్ఞానికంగా యూనిలాటరల్ సర్వే జరిపారు. అయితే బళ్లారి జిల్లాధికారికి అందుకు సంబంధించి సమాచారం ఇవ్వకుండా సర్వే ఆఫ్ ఇండియా అధికారులు సర్వేను పూర్తి చేసి వెళ్లిపోయారని, దీని నుంచి కర్ణాటక రాష్ట్ర సరిహద్దుకు అన్యాయం జరిగిందని, దీనిపై తిరిగి సర్వే జరపాలని, సరిహద్దు రేఖను కాపాడాల్సిన ఆవశ్యకత ఉన్నదన్నారు. గతంలో 2009లో దాఖలు చేసిన రిట్ పిటీషన్‌ను విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు ఆంధ్ర-కర్ణాటక సరిహద్దు రేఖను గుర్తించి సర్వేకు ఆదేశాలు జారీ చేసింది. అయితే సదరు సర్వేను అంగీకరించలేమని, మరొకసారి సమీక్ష జరపాలని ఎమ్మెల్యే భరత్‌రెడ్డి డిమాండ్ చేయగా, రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి క్రిష్ణబైరేగౌడ ఈ విషయం ఇప్పటికే ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, రాష్ట్ర ప్రభుత్వం సర్వే ఆఫ్ ఇండియాకు లేఖ ద్వారా రెండు రాష్ట్రాల ప్రభుత్వాల అనుమతితో సరిహద్దును గుర్తించే సర్వే కార్యాన్ని త్వరలో చేపడతామని చెప్పారు.

బెళగావి విధాన సభలో ప్రసంగిస్తున్న బళ్లారి ఎమ్మెల్యే నారా భరత్‌రెడ్డి

బళ్లారిలో తాగునీటి సమస్య నివారణకు కేఆర్ఎస్ పార్టీ వినతి

బళ్లారి, డిసెంబర్12, ప్రభాతవార్త; నగరంలోని ఆయా ప్రాంతాల్లో తాగునీటి సమస్య నెలకొన్నదని తక్షణం కర్ణాటక రాష్ట్ర సమితి పార్టీ నాయకులు జిల్లా యంత్రాంగానికి విజ్ఞప్తి చేశారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు అల్లీపురం శ్రీనివాసరెడ్డి, పదాధికారులు మంగళవారం నాడు జిల్లాధికారి కార్యాలయం అధికారిణికి వినతి పత్రం అందజేసి నగరంలో తలెత్తిన తాగునీటి సమస్యను చక్కదిద్దాలని కోరారు. నగరంలో సుమారు 5.50 లక్షల మందికి పైగా జనాభా ఉన్నదని, ఇంత జనాభా కలిగి ఉన్న నగరంలో కేవలం అల్లీపురం చెరువు, మోకా వద్ద శివపుర రిజర్వాయర్‌ల నుంచి మాత్రమే తాగునీరు అందిస్తున్నారని, ఈ రెండు రిజర్వాయర్‌లలో నీటి సేకరణ సామర్థ్యం తక్కువగా ఉన్నందున హెచ్ఎల్‌సీ, ఎల్లెల్సీ కాలువల్లో నీరు బంద్ చేసినందున ప్రస్తుతం ఈ రెండు రిజర్వాయర్‌లలో నీటిమట్టం రోజురోజుకు తగ్గుతున్నదని, దీంతో ప్రజలకు తాగునీటి కష్టాలు ప్రారంభమయ్యాయని తెలిపారు. కొళగల్ గ్రామంలో 296 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న చెరువు నుంచి బళ్లారి నగరానికి నీరు సరఫరా చేయాలని అనేక సంవత్సరాలుగా చర్చ జరుగుతున్నది. అయితే ప్రజాప్రతినిధులు, రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ వహించి కొళగల్ చెరువు నిర్మాణం జరిపితే హెచ్ఎల్‌సీ కాలువ నుంచి నీటిని తోడి నిల్వ చేసుకోవచ్చునని, ఈ చెరువుగుండా నగరానికి తాగునీరు సరఫరా చేయవచ్చునని తెలిపారు. తక్షణమే కొళగల్ చెరువును నిర్మించి తాగునీటిని నగరప్రజలకు అందించాలని వారు కోరారు.

జిల్లాధికారి కార్యాలయం అధికారిణికి వినతి పత్రం అందజేస్తున్న కేఆర్ఎస్ పార్టీ నాయకులు

గ్రామీణ పోస్టల్ ఉద్యోగుల సమ్మె ప్రారంభం

బళ్లారి తపాలా కార్యాలయం వద్ద సమ్మె చేపట్టిన గ్రామీణ పోస్టల్ ఉద్యోగులు

బళ్లారి, డిసెంబర్12, ప్రభాతవార్త; గ్రామీణ ప్రాంతాల్లోని పోస్టల్ ఉద్యోగులు మంగళవారం నుంచి నిరవధిక సమ్మె ప్రారంభించారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ వారు నగరంలోని ప్రధాన తపాలా కార్యాలయం ఎదుట శిబిరాన్ని ఏర్పాటు చేసుకొని సమ్మెకు దిగారు. గ్రామీణ ప్రాంతాల్లో 8 గంటలు మాత్రమే పని సమయం కేటాయించాలని, పెన్షన్‌తో పాటు ఇతర అన్ని సౌలభ్యాలను గ్రామీణ పోస్టల్ ఉద్యోగులకు వర్తించేలా చేయాలని, సర్వీస్ సీనియారిటీ ప్రకారం జీడీఎస్ ఉద్యోగులకు ప్రత్యేక ఇంక్రిమెంట్ ఇవ్వాలని, గ్రాట్యుటీపై గరిష్ట మొత్తమైన రూ.1.5 లక్షల పరిమితిని తొలగించి కమలేష్‌చంద్ర సమితి సిఫారసు చేసిన ప్రకారం గరిష్టంగా రూ.5 లక్షల వరకు మొత్తాన్ని మంజూరు చేయాలని, గ్రామీణ పోస్టల్ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు మెడికల్ సౌలభ్యాలు కల్పించాలని, 30 రోజుల వేతనంతో కూడిన సెలవులు మంజూరు చేయాలని, 7వ వేతనం సిఫారసు మేరకు 180 రోజుల వరకు అవకాశం కల్పించాలని, గ్రూపు ఇన్సూరెన్స్ కవరేజ్ రూ.5 లక్షల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. పోస్టల్‌శాఖలో ఉన్నతాధికారుల వేధింపుల నియంత్రణకు ప్రత్యేక కౌన్సెలింగ్ సెల్‌ను ఏర్పాటు చేయాలని వారు పేర్కొన్నారు. సంఘం నాయకులు రామ్మూర్తి, మల్లికార్జున, హెచ్.ఎం.వీరభద్రయ్య, కె.ఏ.స్వామి సమ్మెలో పాల్గొన్న ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు.

సంగీత, డ్రాయింగ్ ఉపాధ్యాయుల నియామకానికై ఏఐడీవైఓ ప్రతిఘటన

జిల్లాధికారి కార్యాలయం వద్ద ప్రతిఘటన చేస్తున్న నిరుద్యోగ యువకులు

బళ్లారి, డిసెంబర్12, ప్రభాతవార్త; పాఠశాలల్లో, కళాశాలల్లో అనేక సంవత్సరాలుగా ఖాళీగా ఉన్న సంగీత, చిత్రకళ, పీఈటీ టీచర్‌ల పోస్టుల్ని భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐడీవైఓ నేతృత్వంలో నిరుద్యోగ యువకులు ప్రతిఘటన చేపట్టారు. ప్రతిఘటనకు నేతృత్వం వహించిన రాష్ట్ర అధ్యక్షుడు శరణప్పఉద్బాళ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం వందలాది మంది యువకులు నిరుద్యోగుల జాబితాలో చేరుతున్నారని సంగీత, చిత్రకళా, నృత్య, నాటకరంగం, దైహికశిక్షణ కోర్సుల్లో డిగ్రీలు పొందిన వారు నేటికి నిరుద్యోగులుగా ఉన్నారని, ఆయా పాఠశాలల్లో సంగీత, కళా, డ్రాయింగ్ టీచర్ల నియామకం జరపకపోవడంతో వారంతా నిరుద్యోగులుగా ఉన్నారని ఆరోపించారు. 2008-09 సంవత్సరంలో సుమారు 600 మంది ఉపాధ్యాయుల్ని నియమించడం మినహా, ఇప్పటివరకు లలిత కళలకు సంబంధించి ఉపాధ్యాయుల నియామకాలు జరగలేదని, 2022-23లో క్రైస్ కింద సుమారు 1200 మంది టీచర్ల నియామకం జరిగింది. అయితే ఇంకా అనేక పాఠశాలలకు ఈ ఉపాధ్యాయుల నియామకం జరగాల్సి ఉన్నదన్నారు. జిల్లాధ్యక్షుడు ఎ.పంపాపతి, కార్యదర్శి జగదీష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే లలిత కళలకు సంబంధించి ఉపాధ్యాయుల నియామకం జరపాలని, లేనిపక్షంలో తమ పోరాటాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. సభ్యులు నింగరాజు, లలితకళల ఉపాధ్యాయులు డి.జి.తిరుమల, గోవిందప్ప, మంజునాథ్, అంబన్ననాయక్, చంద్రు, మల్లికార్జున, హేమేశ్వర్, హులియప్ప, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

పరిటాల రవీంద్ర మరణించి 7 వేల రోజులు సందర్బంగా టిడిపి నాయకులు ఘన నివాళి

పరిటాల రవీంద్ర విగ్రహానికి నివాళ్లుర్పిస్తున్న టిడిపి నాయకులు

అనంతపురం రూరల్, డిసెంబర్12ప్రభాతవార్త:

కెలె తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి కీర్తిశేషులు పరిటాల రవీంద్ర మరణించి 7 వేల రోజులు పూర్తి అయిన సందర్భంగా రూరల్ మండల టిడిపి కార్యాలయంలో మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు పరిటాల రవీంద్ర విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జింకా సూర్యనారాయణ మాట్లాడుతూ అనంత జిల్లా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన కీర్తిశేషులు పరిటాల రవీంద్ర మరణించి నేటికి 7 వేల రోజులు పూర్తి కావడంతో ఆయన విగ్రహానికి మండల టిడిపి నాయకులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సుధాకర్, నారాయణ స్వామి, రామాంజినేయులు, సుశీలమ్మ, ప్రకాష్, జయకృష్ణ, పాములరాయి రఘు, రాము, దస్తగిరి, భాష, ఎల్లప్ప, బ్రహ్మ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ సిబ్బంది నిరవదిక సమ్మె

కదిరి టౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

పోస్టల్ సిబ్బంది తమ డిమాండ్ల సాధనకై దేశ వ్యాప్త నిరవదిక సమ్మెలో భాగంగా మంగళవారం కదిరి డివిజన్లలోని పోస్టల్ సిబ్బంది స్థానిక సబ్ పోస్టాఫీస్ ఎదుట నిరవదిక సమ్మె ప్రారంభించారు. ఈసందర్భంగా నిరవదిక సమ్మె నాయకులు నబిరసూల్, సాంబశివ, వివేకారెడ్డిలు మాట్లాడుతూ.. సివిల్ సర్వెంట్ హోదా వెంటనే ఇవ్వాలి, 8 గంటల పనిభారం కల్పించాలి, 12/24/36 అదనపు సర్వీసుల ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలి, గ్రూప్ ఇన్సురెన్స్ 5 లక్షలకు పెంచాలని, గ్రాడ్యుటీ రూ.5 లక్షలకు పెంచాలి తదితర డిమాండ్లపై నిరవదిక సమ్మె కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో జి.రామచంద్ర, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్‌తీరుతో గ్రామ స్వరాజ్యం అన్న మాటకు అర్థమే లేకుండా పోయింది

- సర్పంచుల హక్కులను కాలరాసి.. ఆర్థిక సంఘం నిధులు కాజేశారు - సైకో ప్రభుత్వంలో దగాపడ్డ పంచాయితీలు పేరుతో చర్చా కార్యక్రమం - గ్రామ వికాస పత్రం ద్వారా సమస్యల్ని చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాం

రాప్తాడు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

జగన్ సైకో ప్రభుత్వంలో దగాపడ్డ పంచాయితీలు పేరుతో రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో చర్చా కార్యక్రమం నిర్వహించారు. ఈ చర్చా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయితీరాజ్ ఛాంబర్ జిల్లా అధ్యక్షులు వేలూరు రంగయ్య, పంచాయితీరాజ్ ఛాంబర్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ దేగల కృష్ణమూర్తి, ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్, పంచాయితీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇస్మాయిల్, రాప్తాడు నియోజకవర్గం సర్పంచుల సంఘం కన్వీనర్ మిడతల సీనయ్య, తెదేపా కన్వీనర్లు, పంపు కొండప్ప, జింకా సూర్యనారాయణ, బోయ శ్రీనివాసులు, యాతం పోతలయ్య, మాజీ జడ్పిటిసిలు వేణుగోపాల్, కుళ్లా యప్ప, మాజీ ఎంపిపిలు బదముద్దల రంగయ్య, అమరేంద్ర, మాధవి తదితరులు జరయ్యారు. వీరితోపాటు రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సర్పంచులు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయితీలకు రావలసిన 14, 15వ ఆర్థిక సంఘం నిధులు 8,660 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం దొ ఒగిలించడంపై ఈ కార్యక్రమంలో చర్చించారు. గ్రామ వికాస పత్రం ద్వారా టీడీపీ అధినేత చంద్రబాబుకు గ్రామంలో నెలకొన్న సమస్యల గురించి, చేయాల్సిన పనులకు లేఖ రాసి పంపాలని సూచించారు. ఇందుకు సంబంధించిన లేఖను కూడా సర్పంచులు, మాజీ సర్పంచులకు అందజేశారు.

మాట్లాడుతున్న సర్పంచులు

ఎంఇఎఫ్ అనంతపురం నగర కమిటీ ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మాదిగ ఉదోయగుల సమాఖ్య (ఎంఇఎఫ్) అనంతపురం నగర కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మంగళవారం నగరంలోని ఎంఇఎఫ్ జిల్లా కార్యాలయంలో జరిగిన నగర కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్ హాజరుకాగా అతిథులుగా ఎంఈఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్ప గంగాధర్, జాతీయ కార్యవర్గ సభ్యుడు సాకే అమర్‌నాథ్ పాల్గొన్నారు. ఎన్నికల పరిశీలకునిగా ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్ వ్యవహరించడం జరిగింది. ఎంఈఎఫ్ అనంతపురం నగర కమిటీ గౌరవాధ్యక్షులుగా మద్దిలేటి, అధ్యక్షులుగా మీసాల నాగభూషణ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బిఎం రాయుడు, ప్రధాన కార్యదర్శిగా కొడవండ్ల నారాయణస్వామి, అదనపు ప్రధాన కార్యదర్శిగా బి.హరికృష్ణ, కోశాధికారిగా ఎ.కిష్టప్పలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో త్వర లోనే ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధిస్తామన్నారు. అనంతపురం నగరంలో ఎంఇఎఫ్‌ను మరింత బలోపేతం చేస్తామని అన్నారు. మాదిగ ఉద్యోగుల శాఖాపరమైన సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు.


మీసాల నాగభూషణ

కె.నారాయణ స్వామి

బిఎం రాయుడు

ప్రభుత్వ ఉద్యోగులకు జనరల్ విభాగం అభ్యర్థుల గరిష్ట వయోపరిమితి 45 సంవత్సరాలకు పొడిగించాలి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

ప్రభుత్వ ఉద్యోగాలకు జనరల్ విభాగం అభ్యర్థుల గరిష్ట వయో పరిమితి 45 సంవత్సరాలకు పొడిగించాలని, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి విన్నవించిన యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, హిందీ సేవాసదన్ ప్రధాన కార్యదర్శి షేక్ గైబువల్లి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపిపిఎస్‌సి ద్వారా నిర్వహించే గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, జెఎల్, డిఎల్ తదితర ఉద్యోగ నియామకాలకు డిఎస్సీ ద్వారా నిర్వహించే ఉపాధ్యాయ నియామకాలతోపాటు ప్రభుత్వం ద్వారా నియమించబడే ఏ ఉద్యోగానికైన జనరల్ అభ్యర్థులకు గరిష్ట వయోపరిమితి 45 సంవత్సరాలుగా రిజర్వేషన్ తోపాటు వివిధ క్యాటగిరి వారికి యధాతథంగా వయస్సు సడలింపు ఇవ్వాలని యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోషియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, హిందీ సేవా సదన్ ప్రధాన కార్యదర్శి షేక్ గైబువల్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డికి పత్రికా ముఖంగా విన్నవించారు.

షేక్ గైబువల్లి

సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ సలహాదారుని కలిసిన ఉద్యోగులు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

వివిధ ఉపాధ్యాయ సమస్యలపై ప్రభుత్వ సలహాదారులకు పిఆర్‌టియు అండ్ వైఎస్‌ఆర్‌టిఎఫ్ నేతలు మంగళవారం 5వ తేదిన విజయవాడలో పిఆర్టిఇయు, వైఎస్‌ఆర్‌టిఎప్ రాష్ట్ర జిల్లా నాయకులు ఎన్.విష్ణువర్ధన్‌రెడ్డి, పి.అశోక్‌కుమార్‌రెడ్డి, ఎస్.రజనీకాంత్‌రెడ్డి, పివి.రమణారెడ్డి, నాగిరెడ్డి, సురేందర్లు ముఖ్యమంత్రి కార్యాలయ ఉన్నతాధికారులను, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డిని ఎమ్మెల్సీలు, ఎంవి.రామచంద్రారెడ్డి, కల్పలతరెడ్డి, అప్పిరెడ్డిలతో కలిసి ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తెచ్చి పరిష్కరించాలని కోరడమైంది. అందులో పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి, పిఎఫ్‌లోన్లు మెడికల్ బిల్లుల క్లైములు వెంటనే చెల్లించాలని, 12వ పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలి, ఉపాధ్యాయులపై ఉన్న ఒత్తిడిని తగ్గించి స్వేచ్ఛగా బోధన చేయించాలి, సకాలంలో జీతాలు చెల్లించాలని కోరారు. పరిశీలించిన వీలైనంత తొందరగా పరి ష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

సజ్జలతో మాట్లాడుతున్న ఉపాధ్యాయులు

అంగన్వాడీ వర్కర్స్‌కి హెల్పర్స్‌కి కనీస వేతనాలు ఇతర సమస్యలపై సమ్మె

బుక్కరాయసముద్రం డిశంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్రంలో ఉన్న లక్ష మంది అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు వేతనాలు, గ్యాట్యూటీ తదితిర సమస్యలను పరిష్కరించాలని సమగ్ర శిశు సంక్షేమ పథకాన్ని బలోపేతం చేయాలని కోరుతూ ఈ నెల 12వ తేదినుండి రాష్ట్ర వ్యాప్తంగా అంగాన్‌వాడిలు నిరవదిక సమ్మె చేస్తున్నారు. మంగళవారం బుక్క రాయసముద్రం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఈ సమ్మెను ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప ,సిఐటియు మండల కార్యదర్శి నాగేంద్ర, రైతు సంఘం మండల నాయకులు సంజీ వరెడ్డి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు నాయకురాలు కాత్యాయని, తులసి, రత్న, విమల, సుభాషిణి, గీత తదితిరులు పాల్గొన్నారు. ఈ సందర్బంగ వారు మాట్లడుతూ అంగన్ వాడి సమస్యల పై గత 4 సంవత్సరాలనుండి ప్రభుత్వనికి వినతులు ఇస్తున్న ప్పటికి సమస్యలు పరిష్కరం కాలేదు, సమస్యలు పరిష్కరిస్తామన్న మంత్రులు, ఇతర అదికారులు హీమీలు నెరవేరలేదు అదికారులతో జరిగిన చర్చల్లో చిన్నా చితక సమస్యలు కొన్ని పరిష్కారం అయినా ప్రధాన సమస్యలను పట్టించుకోవడం లేదు, అనివార్య పరిస్థితుల్లో సమ్మెలోకి రాష్ట్రంలో ఉన్న 55, 605 అంగన్ వాడి సెంటర్లను డిశంబర్ 12 నుండి నిరవధికంగా మూసివేయాలని ప్రధాన మూడు యూనియన్లూ నిర్ణయించ్చారన్నారు. కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలి, సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూ టీఅమలుచేయా లి, గ్రాటీతో పాటు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ 5లక్షలు, ఆఖరి వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని ఐసిడిఎస్‌కు అదనపు నిదులు కేటాయించి మరింత బలోపేతం చేయాలన్నారు.

మాట్లడుతున్న కెవిపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు నల్లప్ప

కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన సదస్సు

బుక్కరాయసముద్రం, డిశంబర్ 12 ప్రభాతవార్త

జాతీయ కుష్టు వ్యాధి నివారణ పై బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి స్వాతిలక్ష్మి అధ్యక్షతన ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాదికారి కార్యలయం నుండి నాగన్న, పిఎంఒ సత్య నారాయణ, తదితిరులు ముఖ్యఅథితులుగా పాల్గొన్నారు. ఈ సందర్బంగ వారు మాట్లడుతూ ఈ నెల 27 నుండి జనవరి 12వ తేది వరకు ఆశా కార్యకర్తలు కుష్టు వ్యాది ఇంటింటి సర్వే కార్యక్రమం నిర్వహించి అనుమానిత కుష్టు వ్యాధి కేసులను గుర్తించాలి, కుష్టు వ్యాధి మైకో బ్యాక్టీయం లెప్రె అను బ్యాక్టీరియా వల్ల వస్తుంది ఈ క్రిములు తుమ్మడం, దగ్గం వలన గాలిద్వారా ఇతరులకు వ్యాప్తి చెందుతాయి. స్పర్శలేని మచ్చలు, రాగిరంగు మచ్చలు కలిగి ఉండుట కనురెప్పలు, కనుబొమ్మల వెంట్రుకలు రాలిపోవుట, ముఖము, చెవులు మీద నొప్పిలేని బుడిపెలు ఉండుట కుష్టు వ్యాది లక్షణాలు ఈ లక్షణాలు కలిగి ఉన్నవారిని గుర్తించి చికిత్సలు అందించడం ద్వారా కుష్టు వ్యాదిని నయం చేయవచ్చు చేతులు కలుపుదాం కుష్టు వ్యాధిని నిర్మూలిద్దామన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ మోహన్‌రావు ,పిహెచ్ఓ చెన్నమ్మ, సూపర్వైజర్ ఈశ్వరమ్మ, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు తదితిరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

సంక్షేమం...అభివృద్ధి....వైఎస్సార్‌సిపితోనే సాధ్యం

వై ఏపి నీడ్స్ జగన్‌లో ప్రజాప్రతినిధులు

అనంతపురం రూరల్, డిసెంబర్ 12 ప్రభాతవార్త:

రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి రెండు వైఎస్సార్‌సిపితోనే సాధ్యమని మండల కన్వీనర్లు రాధమ్మ ధనుంజయయాదవ్, గోవిందరెడ్డి, ఎంపిపి వర లక్ష్మి ఈశ్వరయ్య, జెడ్పిటిసి చంద్రకుమార్, బండి పవన్‌కుమార్ పేర్కొ న్నారు. మంగళవారం అనంత రూరల్ మండలం నరసనయకుంట, కొడిమిలో వై ఏపి నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నాయకులు నిర్వహించి వైఎస్సార్‌సిపి జెండాను ఎగరవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పేదల జీవితాల్లో మరిన్ని వెలుగులు నిండాలంటే మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఇచ్చిన హామీలను అములు చేసి విశ్వ సనీయత ఏమిటో జగన్ మోహన్‌రెడ్డి చూపారన్నారు. కుల, మత, పార్టీలు చూడకుండా ప్రతి ఇంటీకి సంక్షేమ పథకాలు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేన్నారు. గతంలో టిడిపి పాలనలో చంద్రబాబునాయుడు చేసిన మోసాలు మాత్రమే మనకు సాక్ష్యంగా నిలుస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కొడిమి సర్పంచ్ సుబ్బిరెడ్డి, ఎంపిటిసి వెంకటలక్ష్మి బాయి, పంచాయితీ కార్యదర్శి రామకృష్ణ, కొడిమి గ్రామ కమిటీ అధ్యక్షులు తాడమర్రి రామాంజనరెడ్డి, మాజీ సర్పంచ్ ఆదినారాయణ, డీలర్ పెద్దయ్య, తిరుపాల్‌రెడ్డి, రామకృష్ణ, పరమేష్‌నాయక్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నరసనయకుంట, కొడిమిలో వైఎస్సా ఆర్‌సిపి జెండాను ఎగరవేస్తున్న నాయకులు

మహిళాలకుసంక్షేమ పథకాల పత్రం అందజేస్తున్న దృశ్యం.

ఆకుతోటపల్లిలో జోరుగా అభివృద్ధి పనులు

రూ.55 లక్షల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు - ఎంపిటిసిలు కెపి.సోమశేఖర్‌రెడ్డి, సునీల్‌దత్తారెడ్డి

అనంతపురం రూరల్, డిసెంబర్12ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం ఆకుతోటపల్లి పంచాయితీలో అభివృద్ధి పనులు జోరుగా సాగుతున్నాయి. అభివృద్ధి పనులో భాగంగా రూ.55 లక్షల నిధులతో నాన్‌టీచింగ్‌కాలనీ, రాజీవ్‌కాలనీ, రిలర్స్‌కాలనీ, మారుతి పురంలో సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయడం జురుతుందని ఆకుతోటపల్లి ఎంపిటిసిలు కెపి.సోమశేఖర్‌రెడ్డి, సునీల్‌ద త్తారెడ్డి ,సచివాలయ కన్వీనర్ సాకే ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సహయ సహకరాలతో ఆకుతోటపల్లి పంచాయితీ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తు రూ.55 లక్షల నిధులతో సిసి రోడ్లు, డ్రైనేజీకాలువలు ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు ఎటువంటీ ఇబ్బందులు కలుగకుండా పంచాయితీని అన్ని విధాలుగా అభివృద్ధి బాటలో నడిపించడం జరుగుతు ఒదన్నా రు. రాబోయే రోజులల్లో ఎమ్మెల్యే సహయ సహకరాలతో ఆకుతోటపల్లిని మరింత అబి.వృద్ధి బాటలో ముందుకు తీసుకపోవ డానికి కృషిచేస్తామన్నారు.

నాన్ టీచింగ్ కాలనీలో సిసి రోడ్డు ఏర్పాటు చేస్తున్న దృశ్యం.

కూడేరులో ఐసిడిఎస్ అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్ల సమస్యలను పరిష్కరిచాలి

- సిపిఐ పార్టీ వ్యవసాయ జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి డిమాండ్

కూడేరు, డిసెంబర్ 12 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని మండల తహశీల్దారు కార్యాలయం మండల వ్యాప్తంగా అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు తమ సమస్యలను పరిష్కరించాలని మంగళవారం నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అంగన్‌వాడీ వర్కర్‌కు మద్దతుగా సిపిఎం పార్టీ వ్యవసాయ జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ వర్కర్ల సమస్యల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తూ వారి సమస్యల పట్ల పట్టి పట్టనట్లుగా వ్యవహరించడం బాధాకరమని అన్నారు.

కనీస వేతనం 26వేలు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీని అమలు చేయాలని, మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెం టర్లుగా మార్చాలి, మినీ వర్కర్లకు ప్రమోషన్లు కల్పించాలి, ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచాలి, ప్రీ స్కూల్‌ను బలోపేతం చేయాలి, హెల్పర్ల ప్రమోషన్లలో నిబంధనలను రూపొందించాలి, ప్రమోషన్ వయస్సు 50 సంవత్సరాలకు పెంచాలి, సర్వీసులో ఉండి చనిపోయిన వారికి ఒకరికి ఉద్యోగం భీమా అందించాలన్నారు .గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలి, ఎఫ్ఆర్ ఎస్‌ను ప్రభుత్వం రద్దు చేయాలి, 2017 టిఎ బిల్లులు, ఇతర పాతబకాయిలను వెంనటే చెల్లించాలి వంటి డిమాండ్లను చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వెంకటేష్, వీరన్న రైతు సంఘం మండల కార్యదర్శి, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్, యూ నియన్ అధ్యక్షురాలు జె.రామాం జినమ్మ, కార్యదర్శి పారి జాత, నిర్మలాదేవి, లీలావతి, ఆశాభి, లక్ష్మిదేవి, అక్కమ్మ, హెల్పర్స్ శ్రీలత, గంగమ్మ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిరసన తెలియజేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు తదితరులు

కాంపాక్ట్ ఎస్ యూవి విభాగంలో కియా సోనెట్ - ఫ్రాస్ట్ అండ్ సులివన్

అనంతపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

భారతదేశపు అగ్రశేణి అడ్వైజరీ కంపెనీ అయిన ఫ్రాస్ట్ సులిన్, తన యాజమాన్య మొత్తం వ్యయ బెంచ్‌మార్క్ విశ్లేషణను విడుదల చేసింది. కాంపాక్ట్ ఎస్‌యూవి విభాగంలో సోనెట్ అ త్యంత తక్కువ నిర్వహణ ధరను కలిగి ఉందని ఈ విశ్లేషణ వెల్లడించింది. డీజిల్ మోడల్ నిర్వహణ ఖర్చు 14 శాతం తక్కువగా ఉండగా, సోనెట్ యొక్క పెట్రోల్ మోడల్ ఈ విభాగం సగటు కంటటే 16 శాతం తక్కువ నిర్వహణ ఖర్చుతో దీన్ని మరింత ముందుకు తీసుకెళ్తుంది. సోనెట్ యొక్క డీజిల్ మోడల్ డబ్బుకు తగిన పూర్తి విలువ ప్యాకేజీతో విభాగంలో అగ్రస్థానంలో ఉందని విశ్లేషణ వెల్లడించింది. డీజిల్ మోడల్ యాజమాన్యం మొత్తం ఖర్చు సెగ్మెంట్ సగటు కంటే 10 శాతం తక్కువగా ఉంది, ఇది దీన్ని ఈ విభాగంలో ఉత్తమ మైనదిగా చేస్తుంది. సెగ్మెంట్ సగటు కంటే 4 శాతం తక్కువ టిసిఓతో పెట్రోల్ వేరియంట్ రెండవ ఉత్తమమైనదిగా నిలిచింది. ఈ విభాగంలో ఉత్తమమైన దానికి దగ్గరగా ఉ ంటటోంది. ఇంకా రెండు మోడళ్ల రెసిడ్యూయల్ విలువ సెగ్మెంట్ సగటు కంటే 3 శాతం ఎక్కువగా ఉందని విశ్లేషణ సూచించింది. సోనెట్‌కు వ్యతిరేకంగా 5 పెట్రోల్, 3 డీజిల్ పోటీ సమానాలను యాజమా న్యం మ ఒత్తం వ్యయాన్ని మూల్యాంకనం చేసే సమగ్ర విశ్లేషణను ఇది కలిగి ఉంటుంది. ఇందులో ప్రాథమిక సముపార్జన ఖర్చు, రెసిడెన్షియల్ విలువ, నిర్వహణ ఖర్చు, ఆర్థిక, భీమా ఖర్చులు, ఇంధన ఖర్చులు ఉంటాయి. ఇంకా ఫ్రాస్ట్ అండ్ సులివన్ ప్రతినిధి ఇలా వ్యాఖ్యానించారు. కాంపాక్ట్ ఎస్ యూవి విభాగం యాజమాన్య ధోరణుల మొత్తం వ్యయాన్ని మేం విశ్లేషించాం. కియా సోనెట్ ఈ విభాగంలో అతి తక్కువ నిర్వహణ ఖర్చుతో డబ్బు కోసం అత్యంత విలువైన ప్రతిపాదనగా నిలిచింది. ఇది సవాలుతో కూడుకున్న విజయం అని అన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగులకు కనీస వేతనం అమలు చేయాలి

శింగనమల, డిసెంబర్ 12 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయం వద్ద అంగన్‌వాడీ ఉద్యోగులకు నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని శింగనమల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కనీస వేతనం 26వేలు సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం గ్రాడ్యూటీని అమలు చేయాలని, మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి, మినీ వర్కర్లకు ప్రమోషన్లు కల్పిం చాలి, ఐసిడిఎస్‌కు బడ్జెట్ పె ంచాలి, ఫ్రీ స్కూల్‌ను బలోపేతం చేయాలి, హెల్పర్ల ప్రమోషన్లలో నిబంధనలను రూపొందించాలి, ప్రమోషన్ వయస్సు 50 సంవత్సరాలకు పెంచాలి, సర్వీసులో ఉండి చనిపోయిన వారికి ఒకరికి ఉద్యోగం భీమా అందించాలన్నారు .గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలి, ఎఫ్ఆర్ఎస్‌ను ప్రభుత్వం రద్దు చేయాలి, 2017 టిఎ బిల్లులు, ఇతర పాత బకాయిలను వెంనటే చెల్లించాలి, ఈ కార్యక్రమంలో సిఐటియు ఆంధ్రప్రదేశ్ అ ంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్స్ జిల్లా కమిటీ మెంబర్ భాస్కర్, సిఐటియు మండల అధ్యక్షులు భారతి, రత్నమ్మ, ప్రమీళ, నాగే శ్వరి, ప్రాజెక్టు మండల అధ్యక్షు రాలు, ఐసిడిఎస్ కెవి.రమణ, రామలక్ష్మి, ఓబులమ్మ, సుగుణ, శ్రీదేవి, చౌడమ్మ, నాగరత్న, రామాంజిన మ్మ, నారాయణమ్మ, ప్రశాంతి, రాధిక, కాంతమ్మ, జ్యోతి, శింగనమల ఐసి డిఎస్ ప్రాజెక్టు పరిధిలో వర్కర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగులు

ఉపాధిహామీ పథకానికి కేంద్ర బడ్జెట్ 2.40 వేల కోట్లు విడుదల

- జిల్లా నుంచి కరువును శాశ్వతంగా పారద్రోలండి - సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

ఉపాధిహామీ చట్టానికి కేంద్ర బడ్జెట్‌లో 2.40 వేల కోట్లు విడుదల చేయాలని మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో కేంద్ర కరువు బృందం పంకజ్ యాదవ్, కలెక్టర్ గౌతమికి సిపిఐ ఆధ్వర్యంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి జాఫర్ సహాయ కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికార్జునలు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. అనంతపురం జిల్లాలో గత 30 సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాల వల్ల జిల్లా రైతాంగం ఎక్కువగా నష్టపోవడం జరిగిందన్నారు. గత 30 సంవత్సరాలలో అతివృష్టిలో 2 సంవత్సరాలు, మిగిలిన సంవత్స రాలలో అనావృష్టి కరువు పరిస్థితులు వెంటాడుతున్నాయన్నారు. దీని వల్ల వేసిన అన్ని రకాల పంటలు పూర్తిగా నేలపాలవుతున్నాయన్నారు. తక్షణమే నష్టపోయిన ప్రతి పంటకు ఎకరాకు పంటల వారీగా నష్ట పరిహారం ఇవ్వాలన్నారు. పంటకు ఎకరాకు 30వేలు నష్ట పరిహారం చెల్లించాలి, తదితర డిమాండ్లను వినతిపత్రంలో పొందు పరిచారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నప్ప యాదవ్, ఆయా ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కరువు బృందానికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

స్కేల్ అఫ్ ఫైనాన్స్ అధారంగా పంటనష్ట పరిహారం ఇవ్వాలి

- సాగులోని కౌలు రైతులకు పరిహారం అందించాలి

అనంతపురం క్లాక్‌టవర్, డిసెంబర్ 12, ప్రభాతవార్త: జిల్లాలో ఈ సంవత్సరం తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయి. జిల్లాలో 31 మండ లాలకు 28 మండలాలు కరువు మండలాలుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటిం చింది. 1.69 లక్షల రైతులకు సంబంధించిన 1.79 లక్షల హెక్టార్లలో పంట నష్టం సరిగినట్లు ఈ పంటల విలువ రూ.251.20 కోట్లఅ జిల్లా అధికారులు నిర్ధారించారు. వాస్తవంగా రైతుల సంఖ్య నష్టపోయిన పంటల విస్తీర్ణం, పంటల విలువ ఇందుకు రెండింతలు ఉంటుంది. ఈ క్రాప్ ముకిం గ్, 33 శాతం కంటే ఎక్కువగా పంట నష్టం జరిగిన వివరాల లెక్కల అధా రంగా అధికారులుఈ నష్టాన్ని అంచనా వేశారు. ఈ ఖరీఫ్‌లో సకాలంలో వర్షాలు రాకపోవడంలో జిల్లాలోని సుమారు 5 లక్షల ఎకరాల్లో విత్తనాలు వేయ లేదు. ఈ రైతులందరూ కరువు వల్ల నష్టపో యారు. అలాగే కౌలు సాగుదార్లు పంట నష్టంతో పాటు కౌలు నష్టపోయారు. కూలీలు పనిదినాలు నష్టపోయారు. గొర్రెలు, మేకల పెంపకందార్లు, పాడిరైతులు వర్షాభావం వల్ల తీవ్రంగా నష్టపోయారు. ఇలా కరువు వల్ల నష్టపోయిన వీరందరు సంవత్సరం రోజులు జీవించడానికి పరిపడ పరిహారం చెల్లించడం నిజమైన కరువు పరిహారంగా భావిస్తున్నాము. జిల్లాకు 10 వేల కోట్ల కరువు ప్యాకేజిని ప్రకటించి రైతల అప్పులు మాఫీ చేయాలి. పంటసాగు చేసి నష్టపోయిన రైతులకు స్కేల్ అఫ్ ఫైనాన్స్ అధారంగా ఎకరాకు రూ.30 వేల పరిహారం ఇవ్వాలి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 200 రోజుల పని, రోజులకు రూ.600 వేతనం చెల్లించి వలసలను అపాలి, పట్టణాల్లో జీతీయ ఉపాధి పనులు కల్పించాలి ,కౌలు రైతులకు కౌలు రద్దు చేసి పంట నష్టంపరిహారం వాస్తవ పాటు దార్లు అయిన కౌలు రైతులకు చెల్లించాలి, గొర్రెలు, మేకల పెంపకందార్లకు కరువు ఫెన్షన్ ఇవ్వాలి, పాడి రైతులకు లీటర్‌కు రూ.10లు కరువు బోనస్ చెల్లించాలి ,తెల్లరేషన్‌కార్డు ఉన్న వారందరికీ బియ్యం, కందిపప్పు, గోధుమ లు, చెక్కర, మంచి నూనె, వంటి 14 రకాలనిత్యావ సర సరుకులు చౌకడిపో ద్వారా అందిం చాలి. రెవెన్యూ గ్రామాలలో పశు గ్రాస కేంద్రాలు ఏర్పాటు చేయాలి. పై డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం పరిష్కరించి రైతు, కౌలు రైతు లను, వ్యవసాయ కార్మికులను, వృత్తిదారులను అదుకోవాలని కోరుతున్నాము.

వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశంలో ఎంపి

అనంతపురం, డిసెంబర్ 12 ప్రభాతవార్త బ్యూరో

న్యూ ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో మంగళవారం కేంద్ర, గ్రామీణాభివృద్ధి, పంచాయితీ రాజ్ శాఖ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ సభ్యులు తలారి రంగయ్య పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎంపి తలారి రంగయ్య

వైభవంగా కార్తీక దీపోత్సవం

డి.హిరేహాళ్ డిసెంబరు 12 ప్రభాతవార్త

.రాయదుర్గం పట్టణంలో వెలసిన ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానాంలో కార్తీక దీపోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. మంగళ వారం కార్తీక మాసం చివరి రోజు పురస్కరించుకుని పంతులు రఘు స్వామివారి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు గౌరవాధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప, అధ్యక్షులు గెల్లి రామరాజు, ఉపాధ్యక్షులు మధు, కార్యదర్శి సత్యం రాజశేఖర్‌రెడ్డి, కోశాధికారి గెల్లి వాసు ల అధ్యక్షతన స్వామి వారి దీపోత్సవ కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. పలువురు మహిళ భక్తులు లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి చిత్ర పటాన్ని పుష్పాలంకరణతో చూడు ముచ్చటగా అలంకరించి దేదివ్యమానంగా దీపాలంకరణ చేశారు. ఈ నేపథ్యంలో మహిళ భక్తులు విష్ణు సహస్రనామ స్తోత్రాలను పటించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి తమ భక్తిని చాటుకున్నారు. అర్చకులు కార్తీక మహోత్సవంను పురస్కరించుకుని స్వామి వార్ల విగ్రహాలను శుభ్రపరచి పుష్పాలంకరణ గావించి పుష్పార్చన, కుంకుమార్చన, మహామంగళారతి గావించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచారు.

దీపోత్సవ అలంకరణలో స్వామివారి ఆలయం

స్వామి వారికి పూజలు చేయిస్తున్న భక్తులు

రైతులకు మోటర్లు, స్టార్టర్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కేతిరెడ్డి

మోటర్లను అంద చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

తాడిపత్రిఅర్బన్, డిసెంబర్ 12 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన వైఎస్ఆర్ జలకళ పథకం కింద అర్హు లై న రైతులకు ఉచితంగా మో టర్లు, స్టార్టర్లను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మంగళ వా రం స్థానిక వైసిపి కార్యాల యం వద్ద అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ వైఎస్ ఆర్ జలకళ కింద ప్రభుత్వం అర్హులైన రైతులకు ఉచితంగా బోర్లను వేయడ ంతో పాటు వారికి కావాల్సి న మోటర్లు, స్టార్టర్లను కూడా అందచేస్తూ రైతులకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హన్‌రెడ్డి అండగా నిలుస్తున్నారని ఎమ్మె ల్యే పేర్కొన్నారు. వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అధికా రులు, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.